షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 338  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  శుక్రవారం 25 అక్టోబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 338 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 25 October 2024 PAGES : 8 PRICE : 5/-

## అమరావతికి రైల్వే లైన్

- కేంద్ర కేబినెట్ ఆమోదం
- అమరావతికి హైదరాబాద్, చెన్నై, కోల్ కతాతో కనెక్టివిటీ
- 57 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్ నిర్మాణం
- కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల పొడవైన వంతెన నిర్మాణం
- రూ.2,245 కోట్ల వ్యయంతో అనుసంధాన ప్రాజెక్టు



## రూ.5.63 కోట్ల సిమ్లా హౌస్.. 4 కేజీల బంగారం



- ప్రియాంక గాంధీ ఆస్తుల వివరాలు
- వయనాడ్ లోక్ సభకు నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంక గాంధీ
- రూ.12 కోట్ల విలువైన ఆస్తులను ప్రకటించిన కాంగ్రెస్ నాయకురాలు
- రూ.4.24 కోట్ల చరాస్తులు, రూ.7.74 కోట్ల స్థిరాస్తులు వెల్లడి



### కృష్ణా నదిపై రైల్వే వంతెనను

## ఐకానిక్ బ్రిడ్జిగా తీర్చిదిద్దాలి

- ఈ లైన్‌తో అన్ని రాజధానులకు అమరావతితో అనుసంధానం ఏర్పడుతుంది: సీఎం చంద్రబాబు
- అమరావతి కనెక్టివిటీ ప్రాజెక్టుకు కేంద్రం ఓకే
- 57 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్
- రూ.2,245 కోట్ల వ్యయం కేటాయింపు
- ఈ ప్రాజెక్టు నాలుగేళ్లలో పూర్తవుతుందన్న సీఎం చంద్రబాబు
- కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని కేంద్రానికి విజ్ఞప్తి

# జగన్‌వి చిల్లర రాజకీయాలు



- ఇలాంటి వాడితో రాజకీయ పోరాటం చేస్తున్నందుకు సిగ్గుగా ఉంది
- జగన్ ఆస్తి వ్యవహారంపై చంద్రబాబు స్పందన
- ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటాడని ఊహించలేదని వెల్లడి
- తల్లి మీద కోర్టుకు వెళ్లింది నువ్వు... చెల్లిని రోడ్డు మీదికి లాగింది నువ్వు... ఇవన్నీ నువ్వు చేసి, డైవర్షన్ పాలిటిక్స్ అని మా మీద పడి ఏడుస్తున్నావు

**అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. జగన్, షర్మిల ఆస్తి వివాదంపై ఆయన మాట్లాడుతూ.. 2004లో వందల కోట్లుగా ఉన్న సంపాదన ప్రస్తుతం లక్షల కోట్లకు చేరుకుందని.. అదంతా ఎలా వచ్చిందని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. కనీస విలువలు పాటించని ఇలాంటి వ్యక్తితో రాజకీయం చేయాలంటే తనకు సిగ్గుగా ఉందన్నారు. తల్లి, సోదరిని కోర్టుకీడ్చిన జగన్.. చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నీ మీద, అవినాశ్ మీద ఏమీ మాట్లాడకూడదా.... చెల్లికి ఆస్తి ఇవ్వడానికి ఇలాంటి కండిషన్ పెడతావా? అని మండిపడ్డారు. చిల్లర రాజకీయాలు చేసే ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉంటాడని ఊహించలేదని అన్నారు. ఛీ ఛీ... ఇలాంటి వాడితో రాజకీయ పోరాటం చేస్తున్నందుకు సిగ్గుగా ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. "విలువలు లేని మనుషులు సమాజానికి చేటు. ప్రభుత్వంలో ఉండగా పేదలకు ఎన్నడైనా సాయం చేశారా. ఇప్పుడేమో - మిగతా3లో



## వైఎస్ జగన్‌వి శవ రాజకీయాలు

- ఏపీ హోంమంత్రి అనిత
- ఆడపిల్లలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలన్నదే జగన్ ఆలోచన
- వైసీపీ ప్రభుత్వంలో నాయకుల తీరుతో అధికారులు కూడా కొంత నిర్లక్ష్యం వహించారు
- అధికారం కోల్పోయిన బాధలో జగన్ ఏదోదో మాట్లాడుతున్నారు
- డయేరియా ప్రబలిన చోట అన్ని జలవనరుల నుంచి నీటి శాంపిళ్లు తెప్పించి పరీక్షలు జరిపిస్తున్నామని వెల్లడి

### మా తల్లి, చెల్లి ఫొటోలతో


## డైవర్షన్ రాజకీయాలు

- ప్రతి కుటుంబంలో సమస్యలుంటాయి
- మా కుటుంబ సమస్యలపై ప్రచారం చేసి ప్రజల మీద దృష్టి పెట్టాలి
- వాస్తవాలను దాచిపెట్టేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.
- డయేరియాతో ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం ఏం చేస్తోంది
- విజయనగరం జిల్లా గుర్లలో పర్యటించిన మాజీ సీఎం జగన్
- డయేరియా బాధిత కుటుంబాలతో ముచ్చటించిన వైసీపీ అధినేత
- కుటుంబ గొడవలు ప్రతి ఇంట్లో ఉండేవే: జగన్



**అమరావతి**

రాష్ట్రంలో నెలకొన్న సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి చంద్రబాబు ప్రభుత్వం మా తల్లి, చెల్లి ఫొటోలు పెట్టి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. విజయనగరం జిల్లా గుర్లలో డయేరియాతో బాధ పడుతున్న బాధితులను గురువారం పరామర్శించారు. డయేరియాతో మరణించిన బాధితుల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు . అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో సమస్యలుంటాయని, మా కుటుంబ సమస్యలపై ప్రచారం - మిగతా3లో




## తీవ్ర తుఫానుగా మారిన దానా..

- ఈ రాష్ట్రాలపైనే ఎక్కువ ప్రభావం ఉంటుందన్న ఐఎండీ..
- శుక్రవారం వేకువ జామున తుఫాను తీరం దాటే అవకాశం
- గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు
- ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై తీవ్ర ప్రభావం
- తీరం దాటక భారీ నుంచి అతిభారీ వర్షాలు

## రాష్ట్రానికి ఈ రైల్వే లైన్ ఎంతో అవసరం

- అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం ఆమోదం
- హర్షం వ్యక్తం చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిస్తుందని వెల్లడి



**అమరావతి:**

అమరావతి రైల్వే అనుసంధాన ప్రాజకు టకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. కొత్త రైల్వే లైన్ అమరావతికి బిగ్ బూస్ట్ అని ఆయన వ్యాఖ్యానించారు. మొత్తం 57 కిలోమీటర్ల మేర... రూ.2,245 కోట్ల వ్యయంతో అమరావతి అనుసంధాన రైల్వే ప్రాజెక్టుకు కేంద్రం పచ్చజెండా ఊపడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధి కోణంలోంచి చూస్తే అమరావతి రైల్వే లైన్ ఎంతో అవసరం అని అన్నారు. అమరావతి రైల్వే కనెక్టివిటీ లైన్ కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నాలుగేళ్ల సమయం పడుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల మేర బ్రిడ్జి కూడా నిర్మాణం జరుపుకుంటుందని, ఈ కొత్త రైల్వే లైన్ పూర్తయితే అమరావతికి దేశంలోని అన్ని ప్రధాన నగరాలతో కనెక్టివిటీ ఏర్పడుతుందని పవన్ కల్యాణ్ వివరించారు. దేశంలోని అన్ని నగరాలను కలిపే ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యమైన ఈ ప్రాజెక్టుకు - మిగతా3లో

## జగన్ చెప్పేవని అబద్ధాలు

- వైఎస్ జగన్‌కు చెల్లెలు షర్మిల కౌంటర్..
- ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధం
- కుటుంబ విషయాలను జగన్ రోడ్డు మీదకు తీసుకువచ్చారు
- అది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకెళ్లారు.
- కంపెనీ షేర్లను ఎప్పుడూ ఈడీ అటాచ్ చేయలేదు



# జగన్‌వి చిల్లర రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

వైసీపీ తరపున రూ.10 లక్షలు ఇస్తామంటున్నారు. జగన్ దగ్గర ఉన్న అవినీతి సొమ్ము అలాగైనా పేదలకు చేరుతుంది. ప్రతిపక్షంలో ఉండగా.. నన్ను 5 ఏళ్లపాటు ఇంటి నుంచి బయటకు రానివ్వలేదు. ఇప్పుడు వారిని ఆపాలంటే నిమిషం కాదు. విలువలు లేని రాజకీయం చేసి, హీరోయిజం చేయాలనుకుంటే ఇక మీద కుదరదు" అని బాబు స్పష్టం చేశారు. ప్రపంచం ముందుకు పరిగెడుతోందని, ఇంకా ఈ విలువలు లేని మనుషుల గురించి మనం ఆలోచిస్తూ ఉండడం ఎందుకని చంద్రబాబు పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలు తిండిపెట్టవని, చెత్త రాజకీయాలు ప్రజలను కాపాడవని అన్నారు. విలువలు లేని వ్యక్తులు సమాజానికి చేటు అని, ఇలాంటి చెత్త రాజకీయాలు చేసే వారిని ప్రజలు మర్చిపోవాలని పిలుపునిచ్చారు.

గత ఐదేళ్లలో తనను స్వేచ్ఛగా బయట తిరగనివ్వలేదని చంద్రబాబు ఆరోపించారు. "ఇప్పుడు నువ్వు స్వేచ్ఛగా తిరుగుతున్నావు కదా... నిన్నేమైనా నిలువరించామా మేము? నాకు చేతకాదనుకున్నావా? నాకు రాజకీయాలు తెలియవా? నిన్ను నిలువరించడం నాకు ఒక్క నిమిషం పని" అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**జాతీయ రహదారులపైనా రివ్యూ...**

ఓవైపు కేంద్ర ప్రభుత్వం ఏపీకి రైల్వే ప్రాజెక్టులు ప్రకటిస్తుంటే.. ఈరోజు జాతీయ రహదారులపైనా తాను రివ్యూ చేశానని సీఎం చంద్రబాబు తెలిపారు. రణస్థలం నుంచి శ్రీకాకుళం వరకు నాలుగు నుంచి 6 లైన్ల రహదారిగా చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్ అండ్‌బీసీఎల్ఆర్, సీసీఎల్ఏ , అటవీ ఇతర శాఖలతో ఓ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇసుక ఉచితంగా ఇస్తుండటంతో అన్ని రంగాలు బూస్టప్ అవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

9987కిలోమీటర్ల జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఫోర్ లైన్‌వి ఎక్కువగా ఉన్నాయని సిక్స్ లైన్ రహదారులు తక్కువగా ఉన్నాయని చెప్పారు. ఇకపై వీలయినంత వరకూ కోల్‌కతా నుంచి ఇచ్ఛాపురం వరకూ రహదారులను కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. నరసన్నపేట నుంచి రణస్థలం వరకు ఆరు లైన్ల రహదారి ఉందని గుర్తుచేశారు. ఇప్పుడు రణస్థలం నుంచి శ్రీకాకుళానికి 6 లైన్లకు ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. కొన్నిరోడ్లను చాలా కారణాలతో నిలిపివేసిందని అన్నారు. ఫారెస్టు క్లియరెన్స్‌తోపాటు వేర్వేరు ప్రాజెక్టుల కింద 17 రహదారులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని



వివరించారు. జగన్ ప్రభుత్వంలో కేవలం 2 రహదారులు మాత్రమే పూర్తిచేసిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

ఇప్పుడు రాష్ట్రంలో 95 ప్రాజెక్టులకు చాలా సమస్యలు ఉన్నాయని.. వాటిని మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నేషనల్ హైవే అధికారులు, కాంట్రాక్టర్లు, రాష్ట్రప్రభుత్వ అధికారులతో ఈరోజు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అధికారులు కీలక విషయాలను తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. రూ. 18000 కోట్లతో పనులన్నీ పూర్తిచేయాలని కోరామని అన్నారు. ఈ పనులు త్వరగా పూర్తి అవుతాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

**గ్రీన్ హైడ్రోజన్ హబ్..**

హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు అనుసంధానం చేసేలా గ్రీన్ ఫీల్డ్ హైవేను ఏర్పాటు చేయాలని అన్నారు. ఏపీలో చాలా పోర్టులు ఉండటంతో రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. నేషనల్ హైవే కనెక్టివిటీతో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తయరవుతుందని తెలిపారు. రూ. 70వేల కోట్ల పనులు రైల్వే శాఖలో ప్రస్తుతం కొనసాగుతున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడి పనులు అక్కడే ఆపివేశారని మండిపడ్డారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా కూటమి ప్రభుత్వంలో మార్చామని అన్నారు. పరిటాల దగ్గర మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులు ఏర్పాటవుతాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**నిర్మాణాల్లో వేగం...**

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 14శాతం నుంచి 8శాతానికి లాజిస్టిక్ కాస్ట్ తగ్గాలని అన్నారు. ఏపీలో ఉచితంగా ఇసుక ఇస్తుండటంతో నిర్మాణాల్లో వేగం పుంజుకుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పలు శాఖల్లో జరిగిన అక్రమాలపై శ్వేతపత్రాలు విడుదల చేశామని సీఎం చంద్రబాబు చెప్పారు.

**తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారు...**

"నిర్మాణ కంపెనీల నిర్వాహకులే నదిలోకి వెళ్లి తవ్వుకునే అవకాశం కల్పిస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం గతంలో ఇలాంటి పనులు చేయడం మరిచిపోయింది. జగన్ ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టి చాలా మందిని ఇబ్బంది పెట్టారు. అమరావతి నుంచి అనంతపూర్ వరకు ఎక్స్‌ప్రెస్ హైవేగా మార్చేశారు. నిజానికి స్ట్రెయిట్ రోడ్డు చేయాలని అనుకున్నామని.. జగన్ ప్రభుత్వంలో మార్చడంతో దానినే ఇప్పుడు వాడుకుంటాం తప్ప విధ్వంసం తమ అభిమతం కాదు. ఈసారి జలాశయాలు పూర్తిగా నిండాయని అన్నారు. చివరకు గండికోట, బ్రహ్మసాగర్ , పులిచింతలలో నీరు పుష్కలంగా ఉంది. ఏపీ అంటే కరవు, తుఫాన్. రాయలసీమ అంటే నీళ్లులేవు, రాళ్లసీమ అని గతంలో అనేవారు. ఇప్పుడు మార్పు వచ్చింది. ఏపీకి బులెట్ ట్రైన్ వస్తే నాలుగు నగరాలకు ఉపయోగంగా ఉంటుంది. 4కోట్ల జనాభాతో గంటన్నర, రెండు గంటల్లోనే తదితర ప్రాంతాలకు వెళ్లిపోవచ్చు. అప్పుడు విమానంలో, రైల్లో వెళ్లడానికి ఒక్కటే సమయం అవుతుంది" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆ చీకటి జీవోలపై విచారణ...**

"తమిళనాడు కన్నా ఏపీలో డీప్ వాటర్ పోర్టులు చాలా ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వంలో జీవోలను దాచిపెట్టి చీకటి జీవోలు ఇచ్చారు. ప్రభుత్వానికి నిజాయితీ ఉండాలి...ఈ ప్రాథమిక సూత్రాన్ని జగన్ ప్రభుత్వం పక్కన పెట్టేసింది. ఈ ఐదేళ్లు ఇచ్చిన చీకటి జీవోలపై విచారణకు ఆదేశించాం. 31వ తేదీన ఉచితంగా 3 సిలెండర్‌లు ఇస్తున్నాం. 1995-96లో సాధారణ మహిళలకు ఉచితంగా దీపం ఇచ్చాం. ఇప్పుడు వెలుగు ఇస్తున్నాం. అమరావతికి డబ్బులు ఇస్తామంటే వద్దన్నారుగా... ఇప్పుడు రైల్వే ప్రాజెక్టు వచ్చింది. డయా ఫ్రాం వాల్‌ను రూ. 990 కోట్లతో తిరిగి ప్రారంభించాం. కోటి లక్షల టన్నుల చెత్త క్రియేట్ చేస్తే దానిని వెంటనే శుభ్రం చేయాలి. 85లక్షల మెట్రిక్ టన్నులు లెగసీ గార్బేజ్ మాకు ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో చెత్తమీద పన్నువేసి తిరిగి కట్టలేదని.. మళ్లీ వారి షాపులముందు చెత్తవేశారు. ఇలాంటి పార్టీలో ఉండాలంటే అక్కడి నేతలు సిగ్గుపడాలి. కరెంటు లేని పరిస్థితి నుంచి ఇంటిపై కరెంట్ తయారు చేస్తున్నాం. నేను జగన్ లాంటి నేతలకు సమాధానం చెప్పాలా" అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైఎస్ జగన్‌వి శవ రాజకీయాలు

**విజయనగరం:** గుర్ల డయేరియా పరిస్థితిపై హోంమంత్రి అనిత స్పందించారు. డయేరియా ప్రబలిన దగ్గర నుంచి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. డయేరియా ప్రబలైన తర్వాత మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. వారు ఎలా చనిపోయారనే విషయంపై ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని తెలిపారు. బోర్లలో బ్యాక్టీరియా ఉన్నందున ట్యాంక్‌ల ద్వారా వాటర్ సరఫరా చేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలతో గత మూడు రోజులనుంచి కొత్త కేసులు నమోదు కాలేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకుల తీరుతో అధికారులు కూడా కొంత నిర్లక్ష్యం వహించారని హోంమంత్రి అనిత మండిపడ్డారు.

వాటర్ పైప్ లైన్‌లు మురుగు నీటి కాలువల్లో ఉన్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త మీద మాత్రం పన్ను వేసింది కానీ చెత్త ఎత్తలేదని విమర్శించారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్‌కి సడన్‌గా ప్రజల మీద ప్రేమ పుట్టడం ఆశ్చర్యకరమని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏపీలో చాలామంది డయేరియాతో చనిపోయిన జగన్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఒక్కరిని కూడా ఎందుకు



పరిమర్శించలేదు? ఎందుకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించలేదు? అని హోంమంత్రి అనిత ప్రశ్నించారు.

గన్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం హూద్ హుద్ నుంచి చూస్తున్నామని%ా% కానీ ఎక్కడా ఇవ్వలేదని అన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని బోర్‌వేల్స్, అన్ని వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. గత ఐదేళ్లలో ఒక్క వాటర్ ట్యాంక్‌లో కూడా క్లోరినేషన్ జరగలేదని హోంమంత్రి అనిత చెప్పారు. గ్రామ పంచాయతీల నిధులు కూడా జగన్ దోచుకున్నారని విమర్శించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి సింపతీ క్రియేట్ చేయడం జగన్‌కి అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఆడపిల్లలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలన్నదే జగన్ ఆలోచన అని విమర్శించారు. అర్ధరాత్రి కల్లోకి ఏమొస్తే అదే మాట్లాడటం జగన్‌కి అలవాటుగా మారిందని హోంమంత్రి అనిత విమర్శించారు. వైసీపీ హయాంలో డయేరియా తో చనిపోయిన బాధిత కుటుంబాలను జగన్ పరామర్శించలేదని ఆరోపించారు. వైసీపీ హయాంలో చెత్తమీద పన్ను వేశారు కానీ చెత్త తీయించలేకపోయారని పేర్కొన్నారు. ఐదేళ్లపాటు మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ కూడా చేయలేదరి అన్నారు.

కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులను కూడా మళ్లించారని ఆరోపించారు. అవాస్తవాలతో జనాలను మభ్యపెడుతున్నారని అన్నారు. డయేరియా కేసులపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ సమీక్షలు చేస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారని ఆమె వివరించారు.

# మారని పెద్దా రెడ్డి తీరు

**తిరుపతి :** ఏ రాయి అయితేనేం పల్లు ఉడగొట్టుకోవడానికి అన్నట్లు తయారైందంట పుంగనూరు నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లతో పాటు ప్రజల పరిస్థితి .. గతంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి పేరుతో దందాలు నడిస్తే తాజాగా ఊరికొకరు సామంత రాజుల్లా తయారై తమ మీద ప్రతాపం చూపుతున్నారని అక్కడి జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ దందాలతో పాటు క్యారీల వద్ద మాముళ్లు, స్థలాలపై పెత్తనం మరో వైపు బ్రాందీ షాపులు, చివరకు బెల్ట్ షాపులకు సైతం లక్షలాది రూపాయలు వసూల్లకు పాల్పడుతున్నారన్న అరోపణలు వస్తున్నాయి. దీంతో టీడీపీ కేడర్ అసలు ఏం జరుగుతుందో అర్థం కాక.. దీని కోసమా తాము పోరాటాలు చేసిందని తలలు పట్టుకుంటుందట. పుంగనూరు నియోజకవర్గం.. ఉమ్మడి చిత్తూరు జిల్లాతో పాటు రాష్ట వ్యాప్తంగా ఆ పేరు చెప్తే వినిపించే పేరు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. అప్పట్లో పెద్దిరెడ్డి తన స్థాయిలో తాను వ్యవహారాలు నడిపారన్న ఆరోపణలు ఉంటే.. ఆయన పేరు చెప్పుకుంటూ చోటా మోటా నేతలు అనేక దందాలు నడిపారు. అక్రమంగా పెద్ద ఎత్తున సంపాదించుకున్నారు. టీడీపీ నేతలు నోరు విప్పితే జైళ్లలో పెట్టించారు.. నెలల తరబడి టీడీపీ శ్రేణులు జైళ్లలో మగ్గిన ఉదంతాలు కూడా ఉన్నాయిమరో వైపు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పుంగనూరు పర్యటన సందర్భంగా ఆయన్ని సైతం అడ్డుకుని దాడికి ప్రయత్నించారు. ఆ సందర్భంగా పోలీసులతో జరిగిన గొడవ కేసులో అయితే చిన్నా పెద్దా తేడా లేకుండా వందల సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు అనేక కేసులలో జైలుకు వెళ్ళారు. ఆ కసితో ప్రతి ఒక్క కార్యకర్త ఎన్నికల్లో పనిచేసారు. అయితే ఇక్కడ టీడీపీ ఓటమి పాలయినప్పటికి తనకు తిరుగులేదని భావిస్తున్న పెద్దిరెడ్డికి ఓటమి భయం చూపించారు. ఎన్నికల్లో కోట్లాది రూపాయలు వెదజల్లిన పెద్దిరెడ్డి తన కంచు కోటగా భావిస్తున్న పుంగనూరులో చచ్చిచెడీ 6 వేల 600 ఓట్లతో గట్టెక్కగలిగారు.రాష్ట్రంలో వైసీపీ ఘోర పరాజయంపాలై కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పుంగనూరులో మాత్రం పరిస్థితులు మారడం లేదంట. పెద్దిరెడ్డి అనుచరులు, వైసీపీ నేతల దందాలు యథావిధిగా కొనసాగుతుండటంతో తెలుగు తమ్ముళ్లు ,టిడిపి సానుభూతి పరులు దీని కోసమా మేము పోరాటం చేసామని వాపోతున్నారు. ఇప్పటికీ నియోజక వర్గంలో పెద్ద ఎత్తున ఇసుక దందా నడుస్తుంది. చౌడేపల్లి మండలంలోని లద్దిగం చేరువు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రతిరోజు వందలాది టిప్పర్లను బెంగుళూరు కు తరలిస్తున్నారు. మండలానికి చెందిన ఓ వైసీపీ నాయకుడు ఈ వ్యవహారం నడిపిస్తున్నారని అంటున్నారు. నెల్లూరు చెందిన ఓ వైసిపి నాయకుడికి బెంగళూరులో ఇసుక వ్యాపారాలు ఉన్నాయంట. ఆయన దగ్గర నెలకు 20 లక్షల రూపాయలు తీసుకుని చౌడేపల్లి మండల నేత ఇసుక సప్లై చేస్తున్నారంట. మరో వైపు నియోజకవర్గంలో మద్యం షాపుల టెండర్లలో కూడా గొడవ జరిగింది. తమ అనుమతి లేనిదే దుకాణాలు పెట్టకూడదని వైసీపీ నేతలు ఆంక్షలు విధిస్తున్నారంట . నియోజకవర్గంలో అత్యంత ఎక్కువగా మద్యం అమ్ముడయ్యే బోయకొండ ఆలయం సమీపంలో మద్యం దుకాణం పెట్టుకోవడానికి ప్రయత్నించిన మద్యం షాపు యజమానిని బెదిరించారని తెలుస్తోంది. ఈ విషయం మీద పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అంటున్నారు. బ్యాన్ చేసిన బెల్ట్ షాపులకు సైతం డిపాజిట్ల పేరుతో చోటా నాయకులు పెద్ద ఎత్తున వసూళ్లు చేస్తున్నారని అంటున్నారు.వైసీపీ నాయకుల దందాలకు టీడీపీ నేతలు ఒకరిద్దరు అండగా ఉన్నారంటున్నారు. వివాదంలో ఉన్న భూముల విషయంలో టిడిపి నాయకుల పేరు అడ్డుపెట్టుకుని వైసీపీ వర్గాలు బాధితులను బెదిరిస్తున్నాయంట. ముఖ్యంగా పుంగనూరు లో వైసిపి కీలక నేతకు సంబంధించి ఓ భూ వివాదం నడుస్తోంది. దానికి సంబంధించి బాధితుడిని బెదిరించడమే కాకుండా కేసులు పెట్టించారని , సివిల్ కేసులలో పోలీసులు జోక్యం చేసుకుని బాధితులను బెదిరిస్తున్నాంట. ఇటీవల ప్రదీప్ అనే యువకుడిని పుంగనూరు టీడీపీ నాయకుడు ఒకరు పదేపదే బెదిరిస్తుండటంతో అతను టీడీపీ రాష్ట కార్యాలయానికి ఫిర్యాదు చేయాల్సి వచ్చిందంటే పుంగనూరులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి అనుచరుల పెత్తనం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందంటున్నారు.రాష్ట్రంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీ తమ పరిస్థితి ప్రతిపక్షంలో ఉన్నట్లుందని పుంగనూరు టీడీపీ శ్రేణులు వాపోతున్నాయి. కాసుల కోసం ఒకరిద్దరు పార్టీ నేతలు పెద్దిరెడ్డి వర్గానికి సహకరిస్తున్నారని.. దాంతో వైసీపీ నేతల పెత్తనం యథావిధిగా సాగిపోతుందంటున్నారు..

## మా తల్లి, చెల్లి ఫొటోలతో డైవర్షన్ రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

ఆపి ప్రజల మీద దృష్టి పెట్టాలని సూచించారు. వాస్తవాలను దాచిపెట్టేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్ అంటూ హామీలిచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేయకపోవడంతో వస్తున్న వ్యతిరేకతను తప్పించుకోవడానికి సమస్యలను డైవర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎన్నో దారుణాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు దృష్టిసారించాలన్నారు. అతిసారం ప్రబలి చనిపోయిన వారి కుటుంబ సభ్యులను జగన్ నేడు పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ... ఆస్తుల వ్యవహారంపై స్పందించారు. కుటుంబ గొడవల్లో కల్పించుకోవడం తగదని హితవు పలికారు. కుటుంబ గొడవలు ప్రతి ఇంట్లో ఉండేవేనని, వాటిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రజల సమస్యలపై దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా జగన్ మరోసారి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను దత్తపుత్రుడు అంటూ సంభోదిస్తూ విమర్శించారు.

కూటమి ప్రభుత్వంపైనా జగన్ ధ్వజమెత్తారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ ఆపి, హామీలను అమలు చేయాలని అన్నారు. ఏ సమస్య వచ్చినా జగన్ పేరు చెప్పి డైవర్ట్ చేయడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు.

డయేరియాతో ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం ఏం చేస్తోందని, బాధితులకు సాయం అందించదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం నిద్ర మత్తులో ఉందని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. వైసీపీ హయాంలో గ్రామాలను సస్యశ్యామలం చేశామని, గ్రామ సచివాలయాల ద్వారా సేవలు అందించమన్నారు.

## రాష్ట్రానికి ఈ రైల్వే లైన్ ఎంతో అవసరం

-మొదటిపేజీ తరువాయి

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏపీకి ఎంతో ఉపయోగకరమని పవన్ విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలోని ఇతర నగరాలను కలపడంతో పాటు హైదరాబాద్‌కు కనెక్టివిటీని పెంచుతుందని ఆయన చెప్పారు. బందరు, కృష్ణపట్నం పోర్టులను కలిపే ఈ కొత్త రైల్వే లైన్ చాలా దూరదృష్టితో ప్రతిపాదించిన ప్రాజెక్ట్ అని ఆయన ప్రస్తావించారు. ఈ మేరకు రైల్వే శాఖ నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ వర్చువల్‌గా మాట్లాడారు. ఇది ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిస్తుందని పేర్కొన్నారు. మచిలీపట్నం-కృష్ణపట్నం-కాకినాడ పోర్టులను కూడా అనుసంధానం చేసేలా ఈ ప్రాజెక్టు తీసుకురావడం హర్షణీయమని అన్నారు.

## కృష్ణా నదిపై రైల్వే వంతెనను ఐకానిక్ బ్రిడ్జిగా తీర్చిదిద్దాలి

**అమరావతి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏపీ రాజధాని అమరావతికి మళ్లీ మహర్దశ పట్టింది. కృష్ణానదిపై రైల్వే వంతెనను ఐకానిక్ బ్రిడ్జిగా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు తెలిపారు. అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర మంత్రివర్గం ఇవాళ ఆమోదం తెలిపింది. 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఏపీకి రైల్వే ప్రాజెక్టు ప్రకటించడంతో ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రైల్వే శాఖ నిర్వహించిన మీడియా సమావేశంలో వర్చువల్‌గా సీఎం చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అమరావతి రైల్వే లైన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతిని ఇండియాలోని అన్ని రాష్ట్ర రాజధానులను కలుపుతూ ఈ లైన్ ఉంటుందని స్పష్టం చేశారు. నాలుగు సంవత్సరాల్లోనే ఈ ప్రాజెక్టు పూర్తికానుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణ పరిరక్షణ కూడా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర రైల్వేస్టేషన్లలో జరుగుతున్న పనులను కూడా వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏపీకి ఈ ప్రాజెక్ట్ మరింతగా ఉపయోగ పడుతుందని అన్నారు. భూసేకరణ ఇతర అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి సహకారం అందిస్తుందని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, ఎంపీలు శ్రీనివాస్, లావు కృష్ణదేవరాయలు, తదితరులు పాల్గొన్నారు.

అమరావతి రైల్వే లైన్‌కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 57 కిలోమీటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించింది. రూ. 2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణం చేస్తుంది. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త లైన్‌ను కేంద్రం శ్రీకారం చుట్టింది. కొత్తగా కృష్ణ నదిపై 3 కిలో మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం చేపట్టనుంది. అమరావతి నుంచి హైదరాబాద్, చెన్నై, కోల్‌కతాకు అనుసంధానిస్తూ కొత్త లైన్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. దీంతో మధ్య, ఉత్తర భారతంతో దక్షిణ భారతదేశం అనుసంధానం మరింత సులువుకానుంది. అమరలింగేశ్వర స్వామి, అమరావతి స్థూపం, ధ్యానబుద్ధ, ఉండవల్లి గుహల గుండా రైల్వే మార్గం ఉండనుంది. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ నిర్మాణం కొనసాగనుంది. ఈ లైన్ నిర్మాణం ద్వారా కూలీలకు 19 లక్షల పనిదినాలు ఉపాధి కల్పన జరగనుంది. పర్యావరణానికి హాని కలుగకుండా ఉండేందుకు 25 లక్షల చెట్లు నాటాలని నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా నదిపై 3.2 కి.మీ పొడవైన బ్రిడ్జ్ నిర్మాణం సాగనుంది. తెలంగాణ రాష్ట్రంలో గల ఖమం జిల్లా, ఏపీలో ఎన్‌టిఆర్ విజయవాడ, గుంటూరు జిల్లాల్లో కొత్త రైల్వే లైన్ నిర్మాణం సాగనుంది.

## జగన్ చెప్పేవని అబద్ధాలు

**అమరావతి :** ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన అన్న, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై మరోసారి విరుచుకుపడ్డారు. ఆస్తుల విషయంలో కోర్టుకు వెళ్లిన జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆస్తులపై ప్రేమతో రక్త సంబంధం, అనుబంధాలు మార్చారని ఆరోపించారు. జగన్‌కు మూడు ప్రశ్నలతో కూడిన లేఖను ఆమె రాశారు. కుటుంబ విషయాలను జగన్ రోడ్డు మీదకు తీసుకువచ్చారు. అది చాలదన్నట్లు ఇప్పుడు కోర్టుల వరకు తీసుకెళ్లారని విమర్శించారు. చెల్లిపై ప్రేమతో జగన్ షేర్లు బదిలీ చేశారనేది పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. తాను చేస్తున్న ఆరోపణల వెనుక ఆస్తులను లాక్కోవడానికి కారణంగా చెబుతున్నారని, ఇది వాస్తవం కాదని స్పష్టం చేశారు. ఈడీ కేసులు బెయిల్ రద్దవుతుందని కారణాలు చెబుతున్నారని ఆరోపించారు. సరస్వతి కంపెనీ షేర్లను ఈడీ అటాచ్ చేయలేదని, వివరించారు. రూ. 32 కోట్ల విలువైన కంపెనీ భూమిని ఈడీ అటాచ్ చేసిందని వెల్లడించారు. కంపెనీ షేర్లను ఎప్పుడూ ఈడీ అటాచ్ చేయలేదని అన్నారు. ఏ సమయంలోనైనా షేర్లను బదిలీ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏ కంపెనీ ఆస్తులనైనా ఈడీ అటాచ్ చేసినా షేర్ల బదిలీని ఆపలేదని షర్మిల వివరించారు. 2016లో ఈడీ అటాచ్ చేసినందున షేర్ల బదిలీ చేయకూడదని జగన్ వాదిస్తున్నారని ఆరోపించారు.

## సహన కేసులో కొత్త అంశాలు

**గుంటూరు :** రౌడీషీటర్ చేతిలో గాయపడి బ్రెయిన్ డెడ్ స్థితిలో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న యువతి నిన్న మృతి చెందింది. నిందితుడిని పోలీసులు వెంటనే అరెస్టు చేశారు. వల్లభాపురానికి చెందిన రౌడీషీటర్ నవీన్, తెనాలి ఐతానగర్‌కు చెందిన సహాన ఆరేళ్లుగా స్నేహితులుగా ఉన్నారు. మూడు నెలల కిందట నవీన్‌కు.. సహానా 3 లక్షల రుపాయలు ఇవ్వగా.. అందులో సగం డబ్బులను తిరిగి చెల్లించాడు. మిగిలిన మొత్తం ఇవ్వాల్సి ఉంది. అక్టోబర్ 19న వారిద్దరూ కారులో తెనాలి మండలం కఠెవరం శివారుకు వెళ్లారు. అక్కడ సహాన తనకు రావాల్సిన నగదుతో పాటు తాను గర్భిణీ అని చెప్పటంతో ఇరువులు మధ్య వాగ్వాదం జరిగిందని పోలీసులు తెలిపారు.ఊహించని విధంగా సహానా తనను ప్రశ్నించటంతో మాటా మాటా పెరిగిన క్రమంలో యువతి తలను పట్టుకొని కారు డోర్‌కేసి కొట్టాడని పోలీసులు చెబుతున్నారు. ఆమె వాంతి చేసుకుని పడిపోవడంతో.. కంగారు పడిన నవీన్.. ఆమె తల్లికి సమాచారం ఇచ్చి తెనాలిలోని ప్రైవేటు వైద్యశాలలో చేర్చాడు. ఆ సమయంలో అతని స్నేహితులు దత్తు, సుమంత్ సహాయంగా వచ్చారని పోలీసులు చెబుతున్నారు.సహాన బ్రెయిన్ డెడ్ అయ్యారని స్థానిక వైద్యులు చెప్పటంతో.. ఆమెను కుటుంబ సభ్యులు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మూడు రోజుల చికిత్స అనంతరం మంగళవారం రాత్రి సహానా మృతి చెందింది. కారులో నవీన్, సహాన మాత్రమే ఉన్నట్టు తమ విచారణలో తేలిందని.. నవీన్ ఏ రాజకీయ పార్టీ పదవుల్లోనూ లేడని.. ఇది ప్రేమికుల మధ్య జరిగిన ఘటనగా పోలీసులు చెబుతున్నారు. 2016లో జరిగిన హత్య కేసులో నిందితుల్లో ఒకడైన నవీన్‌పై రౌడీ షీట్ తెరిచారని.. ఆ కేసు ముగిసిందని ఆూఖ వెల్లడించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఆస్తి కోసం తల్లి, చెల్లినే బ్లాక్ మెయిల్ చేస్తున్న జగన్‌రెడ్డి

- పొలిటికల్‌గా సరెండర్ చేసుకోవడానికే బ్లాక్ మెయిలింగ్
- సొంత తండ్రినే ఈడీ, సీబీఐ కేసుల్లో ఇరికించిన సుపుత్రుడికి తల్లి, చెల్లిని మోసం చేయడం ఒక లెక్కా
- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, అక్టోబర్ 24)**

జగన్మోహన్ రెడ్డిని మాజీ సీఎం అని పిలవాలంటే కూడా అసహ్యమేస్తోంది. ఆ పదానికి కూడా విలువ లేకుండా చేశారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తల్లి, చెల్లికి ఇచ్చిన ఆస్తులకు సంబంధించిన గిఫ్ట్ డీడ్‌లను రద్దు చేయమని నిన్న ఎన్.సీ.ఎల్.టీకి ఫిర్యాదు చేశాడన్నారు. వైఎస్ కుటుంబం ఆస్తుల వివాదాల జోలికి మేం వెళ్లడం లేదు..కానీ జగన్మోహన్ రెడ్డి క్రూర మనస్థత్వం గురించే మాట్లాడుతున్నామన్నారు. ఓట్ల కోసం నా తల్లి, నా చెల్లి, నా అక్క, నా తండ్రి, నా అన్న అంటాడు..సొంత తల్లి, చెల్లికి మాత్రం ద్రోహం చేస్తాడన్నారు. పొలిటికల్‌గా సరెండర్ కావాలని సొంత తల్లి, చెల్లినే బ్లాక్ మెయిలింగ్ చేస్తున్నాడన్నారు. సాధారణంగా ఏ తల్లి అయినా తన బిడ్డలందరినీ సమానంగా చూసుకుంటుంది..జగన్మోహన్ రెడ్డి క్రూరమైన చేష్టలు, మోసాన్ని భరించలేక ఆయన తల్లే కుమార్తె వైపు మొగ్గింది.కుటుంబ ఆస్తుల పంపాలకు, రాజకీయాలకు ఏం సంబంధం, తండ్రీబిడ్డలు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు రాజకీయాల్లో ఒకరిపై ఒకరు పోటీపడటం ఎన్నో చూశాం. ప్రజల ఆస్తులను అక్రమంగా దోచుకున్న జగన్మోహన్ రెడ్డికి తల్లి, చెల్లి విషయంలో మాత్రం మనస్సు ఒప్పడం లేదన్నారు. ఈ రోజు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధీనంలో ఉన్నదంతా ప్రజల ఆస్తేనన్నారు. 2009లో సరస్వతీ పవర్ కంపెనీకి రాజశేఖర్ రెడ్డి 1500 ఎకరాలు ఇచ్చారు. 2015 వరకు ఆ పరిశ్రమ ప్రారంభం కాలేదన్నారు. చట్టప్రకారం ప్రభుత్వం నుంచి భూమి పొందిన రెండేళ్లలో కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించాలి..వివిధ కారణాలతో ఆరు నెలలో, ఏడాదో గడువు అడిగే అవకాశముందన్నారు. భూమి పొందిన ఆరేళ్ల తర్వాత పరిశ్రమను అనుమతించే విషయంలో పొరపాటు జరిగిపోయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి తన కుటుంబానికి చేసిన ద్రోహాలకు, ఆయన క్రూరమనస్తత్వానికి అనేక ఉదాహరణలున్నాయి. ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు సంబంధం లేదంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును ఇరికించిన సుపుత్రుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. కుమారుడు జగన్మోహన్ రెడ్డి పిటిషన్ ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం నిందితుడిగా మారారన్నారు. ఆస్తులు చివరకు బతుకుదెరువైన ఆటోలను కూడా అక్క, చెల్లెళ్ల పెళ్లిళ్ల కోసం తాకట్టు పెట్టేవారిని మా గ్రామాల్లో ఎందరినో చూస్తుంటామన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం తనకు పొలిటికల్ గా సరెండర్ కావాలని తల్లి, చెల్లికి నోటీసు ఇవ్వడాన్ని కూడా చూస్తున్నామన్నారు. దేశంలోనే అత్యంత ఎక్కువ సంపద కలిగిన రాజకీయ కుటుంబాలు మూడు ఉన్నాయి. రూ.5 లక్షల కోట్లతో శరద్ పవార్ కుటుంబం అగ్రస్థానంలో ఉంటే, రూ.2.5 లక్షల కోట్లతో జగన్మోహన్ రెడ్డి రెండో స్థానంలో కొనసాగుతున్నారు. రూ.1.5 లక్షల కోట్లతో తెలంగాణలో మరో రాజకీయ కుటుంబం ఉందన్నారు. ప్రజల (తరువాయి 4లో...)



# వ్యభిచార నిలయాలుగా స్పా సెంటర్లు

మరోసారి స్పా సెంటర్‌లపై ఒంగోలు పోలీసులు మెరుపు దాడి
పలువురి అరెస్ట్
అభ్యంతరకర మసాజులు నిషేధమంటున్న ఒంగోలు పోలీసులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)**

ఒంగోలులోని పలు స్పా సెంటర్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయి. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు గతంలో ఒంగోలు పోలీసులు స్పా సెంటర్లలో వ్యభిచారాలు నడుస్తున్నాయని తెలుసుకొని దాడులు నిర్వహించారు. అయితే తిరిగి గురువారం 60 అడుగుల రోడ్ లోని గుప్తాస్‌లో సారా స్పా సెంటర్ పై ఒంగోలు తాలూకా పోలీసులు దాడులు నిర్వహించడమే కాకుండా ఇద్దరు మహిళలను, ఇద్దరు అబ్బాయిలను అదుపులో తీసుకున్నారు. ఈ సందర్భంగా తాలూకా సిఐ అజయ్ మాట్లాడుతూ స్పా సెంటర్లలో మసాజుల పేరుతో వ్యభిచారం జరుగుతుందని పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడులలో పలువురు మసాజ్ సెంటర్ల నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఒంగోలు పరిధిలో స్పా సెంటర్లలో వ్యభిచారం, అసాంఘిక మసాజులు, రివర్స్ మసాజ్‌లు నిషేధమన్నారు. ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడినా వదిలేది లేదన్నారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. ఆయనతో పాటు తాలూకా సిబ్బంది పాల్గొన్నారు.

(తరువాయి 4లో...)




# ముఖ్యమంత్రికి ప్రకాశం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు

వివిధ అంశాలపై చర్చ
29న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల పర్యటనపై చర్చ
గుండ్లకమ్మ, ఇతర నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చించేందుకు నిర్ణయం



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, అక్టోబర్ 24)**

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ క్యాంప్ ఆఫీస్ నందు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు సమావేశమై వివిధ అంశములపై చర్చించి, జిల్లాలోని దామచర్ల సత్య, నూకసాని బాలాజీ, పిల్లి మాణిక్యాలరావు, లంక దినకర్లకు రాష్ట్రస్థాయి వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లుగా నియమించినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. సదరు చైర్మన్‌లకు అభినందనలు తెలిపారు. అలాగే ఈ నెల 29న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో వెలుగొండ

4

# ఎరువులు కొరత

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)**

జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు కొరత లేకుండా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వ్యవసాయ, ఉద్యాన శాఖ, మార్క్ ఫెడ్, ఎపిఎంఐపి శాఖల అధికారులతో సమావేశమై జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

జిల్లాలో ఎ ప్రాంతంలో ఎంత విస్తీర్ణంలో ఏ పంట వేశారు. అందుకు అవసరమైన ఎరువుల డిమాండ్ ఎంత, మార్క్‌ఫెడ్ నుండి జిల్లాకు ఎంత సరఫరా అవుతుంది. ప్రతి రోజు నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరత లేదని, రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో వున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఎరువుల డిమాండ్, సప్లయ్ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ఎరువులను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన పంటలు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. అలాగే ఉద్యాన పంటలకు సంబంధించి కూడా సంబంధిత రైతులకు ఎరువుల కొరత లేకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్, ఎపిఎంఐపి పిడి రమణ, మార్క్‌ఫెడ్ డిఎం హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






# ఇమ్మడి కాశినాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ముమ్మడి నరసింహా రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, అక్టోబర్ 24)**

మార్కాపురం జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్‌ను గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో మాజీ డిఆర్‌యుసిసి మెంబర్, సినీ నటుడు ఎమ్ఎన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కాశీనాథ్‌ను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ మధ్యకాలంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. బాలినేని అభిమానిగా పిలవబడే ఎంఎన్‌రెడ్డి ఇమ్మడి కాశీనాథ్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా వారిరువురి మధ్య నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చలు జరిగాయి. కాశీనాథ్‌ను కలిసిన వారిలో ఎంఎన్ రెడ్డితో పాటు అన్వర్, మోతుకూరి నాగేశ్వరరెడ్డి, కె గురవయ్య, దుర్గ ఉన్నారు.



# ఆస్తి కోసం తల్లి, చెల్లినే బ్లాక్ మెయిల్ చేస్తున్న జగన్‌రెడ్డి

సొత్తును కొల్లగొట్టి ఆస్తులు పోగేసుకుని దేశంలోనే రెండో స్థానంలో కొనసాగుతూ ఇప్పుడు తల్లి, చెల్లిని మోసం చేయడం బాధాకరమన్నారు. క్రూరమనస్తత్వం కలిగిన జగన్మోహన్ రెడ్డికి తనకు అడ్డం వస్తే సొంత తండ్రి లేదు..చిన్నాయన లేదు..చివరకు తల్లి, చెల్లి అనే తేడా కూడా లేదన్నారు. '11రెడ్డి' (జగన్మోహన్ రెడ్డి) మనస్థత్వాన్ని ఓ డైరెక్టర్ ముందే ఊహించి సినిమాలో కొన్ని డైలాగులు పెట్టారు. ఆ సినిమాలో తల్లి తన శవంతో రాజకీయం చేయొద్దని కుమారుడిని కోరడం చూశామన్నారు. చిన్నాన్న శవంతో రాజకీయం చేసిన జగన్మోహన్ రెడ్డిని చూసే ఆ డైరెక్టర్ తన సినిమాలో ఈ సీన్ పెట్టినట్టున్నారు అని అన్నారు. బెంగళూరులోని యల్లహంక ప్యాలెస్ లో కూర్చుని కాంగ్రెస్ తో రాజీ మంతనాలు చేస్తున్నారనే విషయం బయటకు వచ్చిందన్నారు. ఈ లోపు కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేస్తుందనే భయంతో కాంగ్రెస్ పార్టీతో తనకు విబేధాలు ఉండాయని కవర్ చేసుకోవడానికి ఏపీసీసీ అధ్యక్షురాలు అయిన చెల్లి విషయంలో నాటకానికి తెరలేపారనే ప్రచారం కూడా ఉందన్నారు.అన్ని అంశాలను పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. 2009లో భూములు పొంది 2015 వరకు పరిశ్రమను ప్రారంభించని కంపెనీకి ఎందుకు అనుమతులు కొనసాగించాలన్నారు. 30 ఏళ్ల లీజును 50 ఏళ్లకు పెంచాలి...ఎందుకు ఆ లీజును మళ్లీ తగ్గించకూడదో పరిశీలించాలని ప్రభుత్వాన్ని, మా నాయకుడిని కోరుతున్నామన్నారు. ప్రజల సొత్తును వారికి ఎందుకు దారాధత్తం చేయాలన్నారు. నేను న్యాయంగానే ఈ డిమాండ్లు చేస్తున్నా, వారిపై రాజకీయ కక్షతో మాత్రం కాదన్నారు. కూల్ సెటిల్మెంటు జరగాలంటే నా వైపు నుంచి ఓ ప్రతిపాదన ఉందన్నారు. సరస్వతీ పవర్ కంపెనీని మూడు భాగాలు చేసి ఒక భాగం జగన్మోహన్ రెడ్డి, మరో భాగం ఆయన చెల్లి తీసుకుని మూడో భాగాన్ని బాధిత రైతులకు పంపిణీ చేయాలని సూచిస్తున్నారు. పేదల భూములు 1500 ఎకరాలు తీసుకుని ఇప్పుడు ఎన్సీఎల్టీకి ఫిర్యాదు చేసినప్పుడు, ఆ భూములను ప్రజలకు అప్పగించాలనే ఆలోచన ఎందుకు రాదన్నారు. జగన్మోహన్ రెడ్డి చేష్టలను చూసి ఇలాంటి వ్యక్తినా తాము గతంలో సీఎంగా ఎన్నుకున్నదని ప్రజలు బాధపడుతున్నారన్నారు. టీడీపీ 2004 నుంచి 2014 వరకు పదేళ్లు అధికారంలో లేకపోయినా మా నాయకులు జనం కోసం బతికారు, వైసీపీ నాయకులు మాత్రం ధనం కోసం బతుకుతున్నారు. పది జన్మలు ఎత్తినా క్షమించరాని తప్పులు చేసిన పాపాన్ని జగన్మోహన్‌రెడ్డి మూటగట్టుకున్నాడన్నారు. కుటుంబసభ్యులతో పాటు వైసీపీలో కీలకమైన నేతలందరూ ఒక్కొక్కరుగా ఆయనను వదిలిపెట్టేస్తున్నారు. మరో చెల్లి అని చెప్పే వాసిరెడ్డి పద్మ నిన్ననే జగన్మోహన్‌రెడ్డి పార్టీకి గుడ్ బై చెప్పేశారని గుర్తు చేశారు.

# ముఖ్యమంత్రికి ప్రకాశం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు



ప్రాజెక్టును సందర్శించి పురోగతి పనులపై చర్చించుటకు నిర్ణయించారు. అదేవిధంగా గుండ్లకమ్మ, ఇతర నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చించుటకు నిర్ణయించారు. అలాగే సాగునీటి సంఘాలు, సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించుట గురించి చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయులు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, యర్రగొండపాలెం ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రతినిధి బెజవాడ సురేష్‌రెడ్డి, ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.

# వ్యభిచార నిలయాలుగా స్పా సెంటర్లు










# మార్కాపురంలోని ఆక్రమణలను తొలగించాలి

## సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 24)**

ఆర్టీసీ డిపో నుంచి పులుసుబ్బయ్య కాలనీ వరకు రహదారిపై ఉన్న అక్రమాలు తొలగింపుకు మార్కాపురం సబ్ కలెక్టర్ , అధికారులు శ్రీకారం చుట్టారు. ఆర్టీసీ డిపో నుండి పుల సుబ్బయ్య కాలనీ వరకు 90 మందికి నోటీసులు ఇచ్చినట్టు నాలుగు రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ నారాయణ తెలిపారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ త్రినాగ్‌తో కలసి పట్టణంలోని కాలేజ్ రోడ్డులో నిబంధనలకు విరుద్ధంగా రహదారిపైకి నిర్మించిన భవనాలను మున్సిపల్, పోలీస్ అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ పరిశీలించారు. రహదారులపై ఉన్న భవనాల యజమానులతో ఆయన మాట్లాడారు. రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా సూచించిన మేరకు అక్రమ కట్టడాలను వారం రోజుల్లో తొలగించాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని అన్ని వీధుల్లో ఆక్రమణలను తొలగించనున్నట్లు ఆయన వెల్లడించారు. తొలగించకపోతే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సిఐ సుబ్బారావు, పట్టణ ఎస్సై సైదుబాబు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ మాగుంట పర్యటన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)**

ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 26, 27వ తేదీలలో జరుపు పర్యటన కార్యక్రమాలు ఆయన కార్యలయ వర్గాలు తెలిపాయి. ఈ నెల 26వ తేదీ ఉదయం 8.00గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 10.30 గంటలకు ఒంగోలులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగు పార్టీ సభ్యత్వ నమోదు, స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.00 ఒంగోలులో దక్షిణ బైపాస్ రోడ్డులోని సాయి ఐ. టి. ఏ. కన్వెన్షన్ లో జరిగే 43వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డెంటల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారు. మధ్యాహ్నం 02.00గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. సాయంత్రం 05.00గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 5గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 08.00గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 10గంటలకు తర్లుపాడులో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో పాఠశాల 75 వసంతాలు పూర్తైన సందర్భంగా నిర్వహించు వజ్రోత్సవ వేడుకలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు.

# వేములపాటిని కలిసిన ఇమ్మడి కాశీనాథ్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, అక్టోబర్ 24)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడ్కో చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన వేములపాటి అజయ్ కుమార్‌ను జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ సిబ్బంది వ్యాస రచన పోటీలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)**

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ఎ.ఆర్,స్వాట్ టీం, స్పెషల్ పార్టీ సిబ్బంది పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ సిబ్బందికి "ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశాలపై వ్యాసరచన నిర్వహించారు. మంచి ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నారు. పోటీలను ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, ఎఆర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేడు విశాఖలో మంత్రి

## డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పర్యటన

## జిల్లా ఇన్చార్జి మంత్రి హెూదాలో తొలిసారి జిల్లా పర్యటన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)**

విశాఖలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి శుక్రవారం పర్యటించనున్నారు. గురువారం సాయంత్రం విజయవాడ నుంచి బయలుదేరి రాత్రికి విశాఖ చేరుకుంటారు. రేపు ఉదయం విశాఖ జిల్లా టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు, పార్టీ నేతలతో మంత్రి సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం కలెక్టరేట్‌లో జిల్లా అభివృద్ధి, సమస్యల పై అధికారులతో సమీక్షిస్తారు.

# కసాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**(షణ్ముఖ వెలుగు, గుంతకల్లు టౌన్, అక్టోబర్ 24)**

లయన్స్ క్లబ్ ఆఫ్ గుంతకల్లు వారిచే రాము ఐ కేర్ ఆప్టికల్స్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం కసాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 221 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 12 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరమని నిర్ధారించారు. ఈ వైద్య శిబిరానికి పూర్తి సహాకారాన్ని అందించిన ఎంజెఎఫ్ ఎల్ఎన్ దినేష్ కి, ఎల్ ఎన్ కృష్ణకి లయన్స్ క్లబ్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎల్ఎన్ చక్కా జగన్ మోహన్, ఎంజెఎఫ్ ఎల్ఎన్ దినేష్, ఎల్ఎన్ కృష్ణ, ఎల్ఎన్ ఖాజా, ఎల్ఎన్ జగన్నాథ్ పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు సకాలంలో మంజూరు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆనంద్



(షణ్ముఖ వెలుగు,నెల్లూరు, అక్టోబర్ 24)

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని శంకరన్ హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల నిర్వాహకులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని పత్రాలు సమర్పించి అనుమతుల కోసం దరఖాస్తులు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఏయేశాఖల పరిధిలో ఎన్ని దరఖాస్తులు ఎంతకాలం నుంచి పెండిరగ్‌లో వున్నాయో పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. గోల్డ్, ప్రింటింగ్, రెడిమేడ్ క్లస్టర్ డెవలప్ ప్రోగ్రాంపై దృష్టిసారించాలన్నారు. చిన్న, మధ్యతరగతి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు పిఎంఈజిపి రుణాలను విరివిగా మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎపిఐఐసి జడ్ఎం శేఖర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, డిటిసి చందర్, ఎపిఎంఐపిడి శ్రీనివాసులు, ఆర్డీవో అనూష, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

# ఎంపీపీ వాకా వెంకటరెడ్డి తల్లి కోటమ్మ దశదినకర్మకు హాజరైన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా






(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, అక్టోబర్ 24)

మద్రిపూడి మండల ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మాతృమూర్తి కోటమ్మ దశదినకర్మ కార్యక్రమం గురువారం ఆమె స్వగ్రాగమైన గుండ్ల సముద్రంలో వాకా వెంకటరెడ్డిన నివాసం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసిపి ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డిలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మాజీ జడ్పీటిసి సాయి రాజేశ్వరరావు, మాజీ ఎంపిపి కెవి నరసింహారావు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, సిసి కెఆర్ శ్రీనివాసరెడ్డి, గుజ్జుల సంజీవ్‌రెడ్డి, కెవి రమణారెడ్డి, తూమాటి నరసింహారెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# హాస్టళ్లను తనిఖీ చేసిన మార్కాపురం స్పెషల్ ఆఫీసర్ భాగ్యవతి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 24)

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మార్కాపురం మండల పరిధిలోని ఎస్సీ, బీసీ ,కస్తూరిబా, సోషల్ వెల్ఫేరు హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూళ్ళను మార్కాపురం స్పెషల్ ఆఫీసర్, ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై భాగ్యవతి గురువారం తనిఖీ చేశారు. వీటితో పాటు గజ్జలకొండ ఎస్సి హాస్టల్, మిట్టమీదపల్లి మోడల్ స్కూల్, రాయవరం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కస్తూరిబా ఆడపిల్లల హాస్టల్, బీసీ హాస్టళ్ళను తనిఖీ చేశారు. హాస్టల్ వార్డెన్‌లకు పిల్లల మౌలిక సదుపాయాలను అన్నిటిని కలెక్టర్‌కి నివేదిక సమర్పిస్తానని తెలిపారు. వారి వెంట ఎంఈఓ 2 శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి హర్ష కుమార్ ఉన్నారు.

# అభివృద్ధి మండలి ఆంతర్యం ఏమిటి?

## ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 24)

కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి ఆంతర్యం ఏమిటి అని, కందుకూరు నియోజకవర్గాన్ని ఒంగోలు జిల్లాలో కలిపే ఏర్పాటుపై అభివృద్ధి కమిటీ ఇంతవరకు ఏం చేసింది అని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. నియోజకవర్గస్థాయిలో అభివృద్ధి మండలి అని పేరు పెట్టుకుని ఉన్న నాయకులను సూటిగా ప్రశ్నించారు. కందుకూరు పట్టణానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన వ్యక్తులతో కమిటీని ఏర్పాటు చేసుకొని ఇది నియోజకవర్గ స్థాయి కమిటీ అని ఎలా చెబుతారు. ఏ మండలాల నుండి ఈ కమిటీలు ప్రతినిధులు ఉన్నారు. మండలాల ప్రతినిధులు లేకుండా నియోజకవర్గ అభివృద్ధి మండల కమిటీ ఎలా అవుతుందని శ్రీనివాసులు ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు అభివృద్ధి కమిటీ నాయకులు అని చెప్పుకోవడం విచిత్రంగా ఉందన్నారు.ప్రతిపక్ష పార్టీలోనే కొందరు మిత్రులను కలుపుకొని అభివృద్ధి మండలి అని ప్రకటించుకోవటం చాలా అనుమానాలకు తావిస్తుందని అన్నారు. నిజంగా అవినీతి అన్యాయాలు అభివృద్ధిపై ప్రశ్నించవలసినది ప్రతిపక్ష పార్టీలు ప్రతిపక్ష పార్టీ లేకుండా చేయాలని ఉద్దేశంతో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి ఏర్పాటు చేశారా లేక తెలుగుదేశం పార్టీలోనే సాప కింద నీరు లాగా స్థానిక ఎమ్మెల్యే బలహీన పరచడానికి ఇది ఒక ప్రయత్నమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధికార ప్రతిపక్ష పార్టీలు నియోజకవర్గస్థాయిలో అభివృద్ధి మండలి కమిటీ ఏర్పాటు చేసుకోవటం విచిత్రంగా ఉందని శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. ప్రధానమైనటువంటి కందుకూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లా నుండి తొలగించి ప్రకాశం జిల్లాలో కలిపి ఏర్పాట్లలో ప్రభుత్వ పెద్దలతో ఎప్పుడైనా నియోజకవర్గ అభివృద్ధి మండల నాయకులు మాట్లాడిన సందర్భం ఉన్నదా అని ప్రశ్నించారు. కందుకూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ నాయకులు రాజకీయ చతురతను చాటుతున్నారని శ్రీనివాసులు అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలని, అలాగే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలని శ్రీనివాసు అన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని ఉమ్మడి ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి ఈదా సుధాకర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 24)

రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎలక్షన్ ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చాలని ఏఐసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా ఇన్చార్జి, ఏఐసీసీ మెంబర్ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఆర్ అండ్ బి బంగాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేర్చే దిశగా అడుగులు వేయడం లేదని, అబద్ధపు హామీలు, బూటకపు మాటలు చెప్పి గద్దెనెక్కిన ఉమ్మడి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రక్క తోవ పట్టిస్తున్నారని తిరుపతి జిల్లా ఇంచార్జ్ బాలగురవం బాబు అన్నారు. త్వరలో ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రతి నియోజకవర్గానికి వచ్చి ప్రతి కార్యకర్తని, ప్రతి నాయకుడిని పలకరిస్తాదని తెలిపారు. 2029లో వచ్చే శాసనసభ ఎన్నికల్లో కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ మావుడూరు వెంకటా చలపతి మాట్లాడుతూ పోయిన ఐదేళ్లలో జరిగిన రాక్షస పాలనే ఇప్పుడు కూడా జరుగుతుందని, దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేంత వరకు ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నిద్రపోదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దెపూడి రాజారెడ్డి, హుస్సేన్ కుమార్, వెంకట రత్నయ్య, రమేష్ నాయుడు లోకేష్ రెడ్డి చిరంజీవి, చిన్నయ్య, రవి, దశ రెడ్డి, మునికృష్ణయ్య, వెంకటసుబ్బయ్య, జయరామయ్య, రాఘవయ్య, సుబ్రహ్మణ్యం, రాజ, తిరుపాలు, వెంకటసుబ్బయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సిఎస్ఓను కలిసిన మార్కాపురం వాసులు







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, అక్టోబర్ 24)

మార్కాపురం పట్టణ నివాసి అయిన యస్వంత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఎస్ఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో యస్వంత్‌ను మార్కాపురంకు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. యస్వంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో తర్లుపాడుకు చెందిన శ్రీశైలం వాసవి సత్రం కార్యదర్శి పోలేపల్లి జనార్దన్, మార్కాపురం పట్టణంలోని మాధవి గ్రాండ్ ఇన్ అధినేత రామడుగు యశ్వంత్ కుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు పాదర్తి రమేష్‌లు ఉన్నారు.

# వాకా కోటమ్మకు నివాళులు



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, అక్టోబర్ 24)

మద్రిపూడి ఎంపిపి వాకా వెంకట రెడ్డి తల్లి వాకా కోటమ్మ దశదిన కర్మ కార్యక్రమం స్వగ్రామమైన గుండ్ల సముద్రం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నివాసంలో ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆమెకు ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, యాసిన్, మీడియా ప్రతినిధులు అశోక్ బండి, నర్రా వెంకటేశ్వరరెడ్డి, పిచ్చిరెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 24)

ఉలవపాడు మండల పరిధిలోని చిన్న పట్టపు పాలెం గ్రామానికి చెందిన ప్రళయ కావేరి శివ అను వ్యక్తి రాజుపాలెం జంక్షన్ వద్ద అక్రమంగా మద్యం అమ్మేందుకు ప్రయత్నం చేస్తుండగా ఉలవపాడు ఎస్ ఐ కె.అంకమ్మ తన సిబ్బందితో ప్రళయ కావేరి శివను అదుపులోనికి తీసుకొని అతని దగ్గర ఉన్నటువంటి 54 బాటిళ్ల అక్రమ మధ్యంను స్వాధీనం చేసుకొని, అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ యొక్క తనిఖీలో ఎస్ఐ కె.అంకమ్మ, తోటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి బాధితులను గుర్తించాలి

## అతిసార వ్యాధి పై గృహ సందర్శన

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)

ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ శాఖ, కమీషనర్ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతంలో శుక్రవారం నుంచి అతిసార వ్యాధి నివారణకు గృహ సందర్శనముల సర్వే నిర్వహించబడుతుందని జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ గురువారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ నందు అందరు ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సిబ్బందికి తెలిపారు. తాగునీరు కలుషితం వల్ల అతిసార వ్యాధి (నీల్ల విరోచనాలు) టైఫాయిడ్ , పచ్చకామెర్ల వ్యాధి సంభవిస్తుందన్నారు. త్రాగు నీరు కలుషితం కాకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లైతే నీరు కలుషితం వల్ల సంక్రమించు వ్యాదులను నివారించవచ్చన్నారు. ప్రాథమిక ,పట్టణ ఆరోగ్య కేంద్రములో పనిచేయు వైద్యాధికారులు వారి సిబ్బందిచే గృహ సందర్శనము లు నిర్వహించి అతిసార వ్యాధి (నీల్ల విరోచనాలు) తో ఎవరైనా బాధపడుతున్నట్లైతే వెంటనే వారిని గుర్తించి ఇంటివద్దనే వారికీ ప్రాథమిక చికిత్సను అందచేసి వారి వివరములను జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయముకు (ఎపిడిమిక్ సెల్) ప్రతి రోజు సాయంత్రంలోపు తెలియ పరచ వలసిందిగా ఆదేశించారు. అట్లు తెలియపరచని ప్రాథమిక ,పట్టణ ఆరోగ్య కేంద్రములో పనిచేయు వైద్యాధికారులు తగు చర్యలు తీసుకొనబడునని ఆదేశించారు. గృహ సందర్శనములు నిర్వహించు గ్రామములలో ,వార్డులలో త్రాగునీరు వనరులను అనగా నీటి ట్యాంకులు, మినరల్ వాటర్ ప్లాంట్లు,బావులను గ్రామీణ నీటి సరఫరా శాఖ వారి సహాయంతో క్లోరినేషన్ చేసి రిపోర్టులను వెంటనే రికార్డు చేయవలెను. గ్రామంలో, వార్డులలో త్రాగునీరు వనరుల సరఫరా చేయు పైపులు ఎక్కడైనను లీకేజీ అవుతున్నట్లైతే గ్రామీణ నీటి సరఫరా శాఖ,పంచాయతిరాజ్ అధికారులకు రాత పూర్వకముగా తెలియపరచి వెంటనే త్రాగునీరు లీకేజీని అరికట్టవలయును. ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రములో పనిచేయు వైద్యాధికారులు అందరు అతిసార వ్యాధి నివారణకు అవసరమైన అన్ని రకములైన మందులను ఆరోగ్య కేంద్రము ,ఆరోగ్య ఉప కేంద్రములలో సిద్ధముగా ఉంచుకొనవలిసినదిగా ఆదేశించారు. ఇంకను మందులు కావలసినవారు వెంటనే జిల్లా ఎపిడిమిక్ డ్రగ్ స్టోర్ నుండి తీసుకొనవలసిందిగా ఆదేశించడం అయినది. తీవ్ర అతిసార వ్యాధితో బాదపడుతున్న వారిని గుర్తించి వెంటనే సమీపంలోని ఏరియా ఆసుపత్రి లేదా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఆరోగ్య సిబ్బంది ద్వారా 108 వాహనంలో తరలించ వలసిందిగా ఆదేశించారు. అతిసార వ్యాధి తగ్గు వరకు రోగులు విదిగా ఆసుపత్రిలోనే ఉండవలయును. వ్యాధి తగ్గుముఖం పట్టిన తరువాత ఆసుపత్రి డాక్టర్ గారి అనుమతితో మాత్రమే ఇంటికి వెళ్లవలెను. ఎక్కడైనను అతిసార వ్యాధి వలన మరణం సంబవించినట్లైతే అట్టి సిబ్బందిపై తగు క్రమశిక్షణ చర్యలు తీసుకొనబడునని ఆదేశించారు. గృహ సందర్శనము లు నిర్వహించు గ్రామములలో , వార్డులలో అతిసార వ్యాధి నివారణపై ప్రజలకు ఆరోగ్య అవగాహనా శిబిరములు నిర్వహించవలెను. అనగా క్లోరినేషన్ లేదా కాచి చల్లార్చిన నీటిని త్రాగమని చెప్పడం, భోజనమునకు ముందు మరియు టాయిలెట్ ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రముగా సబ్బుతో కడుక్కోవాలన్నారు. ఆహార పదార్ధములు, తాగు నీటిపైనా మూతలు ఉంచవలయును. అప్పుడే వండిన ఆహార పదార్ధములు మాత్రమే భుజించవలయును. నిలువ ఉంచిన ఆహార పదార్ధములు భుజించరాదు. బహిరంగ మల విసర్జన జరుపరాదు. పై సూచనలు విధిగా పాటించి గ్రామ, పట్టణం లో అతిసార వ్యాధి ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, లైన్ డిపార్ట్మెంట్స్ వారి సహాయ సహకారంతో అతిసార వ్యాధి అరికట్ట వలసిందిగా కోరారు.

# ఉల్లపాలెం హైస్కూల్లో శకుముఖి సంబరాలు

## ఉచితంగా సైన్స్ పుస్తకాలను బహూకరించిన డాక్టర్ హరిబాబు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 24)

మండలంలోని ఉల్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్లో గురువారం నాడు మండల స్థాయిలో చెకుముకి సంబరాలు ఉల్లపాలెం హైస్కూల్లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బి.హరిబాబు పాల్గొన్నారు. అనంతరం ఆయన బాల, బాలికలను ఉద్దేశించి వారికి అర్థమయ్యే రీతిలో సైనిస పుస్తకాలను ఉచితంగా బహుకరించడమే కాకుండా వారికి సైన్సుపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.హరిబాబు ప్రసంగం పూర్తి అయ్యేంత





వరకు హై స్కూల్ సిబ్బంది ,విద్యార్థినీ , విద్యార్థులు ఆయన ప్రసంగాన్ని ప్రసంగించడం ప్రతి ఒక్కరికి ఎంతో ఆప్యాయతముగా ఆలకించడం సంతోషంగా ఉందని బాల,బాలికలు చెప్పుకుంటున్నారు. 8వ తరగతిలో పల్లెపాటి వంశీ 9వ తరగతిలో శ్రీ వర్షిత పదవ తరగతిలో పి దయాశ్రీకి సైన్స్ పుస్తకాలను బహూకరించారు. జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి కోటపాటి నారాయణ పాఠశాల స్థాయి నుండి మూఢనమ్మకాలు గురించి ఆయన బాల, బాలికలకు అర్థమయ్యే విధంగా తెలిపారు దక్పథంను విద్యార్థులు కలిగి ఉండాలని పై విద్యార్థులు 27-10-24 చీమకుర్తిలో జరిగే ఈ సంబరాలకు హాజరు కావాలని ఆయన కోరారు. జిల్లా స్థాయి చెకుముకి సంబరాలకు వెళ్లాలని పాఠశాల హెచ్ఎం డిఎస్కే వి.ప్రసాదరావుకి తెలిపారు. ఎంవివి ప్రతాపరెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బి.హరిబాబు సైన్స్ గురించి విద్యార్థులు కేవలం పాఠ్య పుస్తకాలే గాక ఇతర పుస్తకాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి చదివి తమ తెలివి తేటలను ఎంతో నైపుణ్యముగా తీర్చిదిద్దుకోవలసిన అవసరం ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులపై ఆధారపడి ఉందని డాక్టర్ బి.హరిబాబు స్కూల్ బాల, బాలికలతో అన్నారు. పాఠశాలలో చదివే ప్రతి ఒక్కరు వారి బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దే విషయంలో ఇటు తల్లిదండ్రుల సహకారం అటు హైస్కూల్ సిబ్బంది సహకారం పూర్తిస్థాయిలో ఉండటం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ బి హరిబాబు ఈ ప్రసంగములు ప్రత్యేకంగా తెలిపారు. విద్యారంగంలోనే గాక క్రీడారంగంలో కూడా బాల,బాలికలు ముందంజలో ఉండాలని డాక్టర్ బి.హరిబాబు కోరారు. ఏది ఏమైనప్పటికీ ఉల్లపాలెం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన చెకుముకి సంబరాలు ఎంతో విజయవంతంగా జరగడం హై స్కూల్ సిబ్బందితో పాటు వచ్చిన వక్తలు కూడా కొనియాడారు.

# నోరు అదుపులో పెట్టుకో పేర్ని నాని

### వైయస్సార్ ఆస్తుల వ్యవహారంలో దమ్ము ధైర్యం ఉంటే జగన్ చేత ప్రెస్ మీట్ పెట్టి చెప్పించు

### కుటుంబ వ్యవహారాల్లో చిల్లర మాటలు మాట్లాడితే ఖబడ్దార్

### మాజీ పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి పై వైయస్సార్ కాంగ్రెస్ నాయకుడు పేర్ని నాని అవాకులు, చవాకులు పేలుతున్నాడని నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అన్నా చెల్లెలు కుటుంబ ఆస్తి తగాదాలలో పేర్ని నాని తలదూర్చి వైయస్ షర్మిలారెడ్డిని చులకనగా మాట్లాడటం నానికి మంచి పద్ధతి కాదన్నారు, ఈ విషయంలో దమ్ము ధైర్యం ఉంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి విలేకరులు అడిగిన ప్రశ్నలకు అన్నిటికీ సమాధానం చెప్పి నిరూపించుకోవాలని జగన్ కు సవాల్ విసిరారు. పేర్నినాని చిల్లరగా సినిమా డైలాగులతో షర్మిలమ్మను పోల్చడం పేర్ని నాని చిల్లరతనానికి నిదర్శనమని సతీష్ అన్నారు. అక్క చెల్లెమ్మలు అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ సొంత చెల్లి మీద తల్లి మీద కేసులు ఎందుకు వేశాడో, తనపై 9 ఈడీ కేసులు,18 సిబిఐ కేసులు ఎందుకు ఉన్నాయో ప్రజలకు వివరించాలని. తల్లికి చెల్లికి ఇచ్చిన ప్రేమగా ఇచ్చిన ఆస్తులను మళ్లీ లాక్కోవడం ఒక అన్నను ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నాకుయజగన్ ను అరెస్టు చేపించాలని వైయస్ షర్మిల కుట్ర పన్నుతున్నారని షేర్లు విత్ డ్రా చేసుకోవడం ద్వారా కొత్త ప్రచారానికి వైయస్సార్ పార్టీ నాయకులు తెర లేపుతున్నారని పూర్తిగా అవాస్తవం అని, పది సంవత్సరాలు తనపై ఉన్న కేసులకు కనీసం ఒక్కసారి కూడా కోర్టుకు వెళ్లలేదని రాబోవు మూడు నాలుగు నెలల్లో కచ్చితంగా సిబిఐ కోర్టు జగన్‌ను జైల్లో పెడుతుందని, ఇందులో ఎటువంటి సందేహం ఉండదని కాంగ్రెస్ పార్టీని కానీ వైయస్ షర్మిల రెడ్డిని కానీ విమర్శిస్తే తాము చూస్తూ ఊరుకోమని శ్రీపతి సతీష్ హెచ్చరించారు.

# శాంతి భద్రతలకు, శాంతియుత వాతావరణానికి విఘాతం కల్గిస్తే తీవ్ర చర్యలు

### అల్లర్లు, గొడవలను ప్రేరేపితం చేసి అశాంతిని సృష్టిస్తే ఉపేక్షించేది లేదు

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)

కురిచేడు మండలం, దేకనకొండ గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహం ఊరేగింపు సమయంలో ఇరు వర్గాలకు చెందినవారు మారణాయుధాలతో ఒకరిపై ఒకరు దాడికి పాల్పడి హత్యాయత్నం చేసుకున్నారు. ఈ క్రమంలో కురిచేడు పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపడం జరిగింది. బెయిల్ పై బయటకు వచ్చిన వారికి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుమారు 51 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గొడవలకు పాల్పడి జిలాల్లోనే మీ ఊరుకి చెడ్డ పేరు తీసుకోని వచ్చారని తనదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కౌన్సిలింగ్‌లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలు ప్రశాంతంగా ఉండాలని, ఎవరైనా సరే ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న అల్లర్లకు పాల్పడిన తీవ్ర చర్యలు ఉంటాయని, గ్రామ బహిష్కరణలు, పీడీ యాక్టులు, తదితర చట్టపరమైన చర్యలతో తమ ఇంటికి, పిల్లలకు, గ్రామాలకు జిల్లాకు దూరంగా జీవించవలసి వస్తుందని, వారిపై రౌడీషీట్ కూడా ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు.కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, నిరుద్యోగులు తదుపరి ఉద్యోగాలకు అనార్హులుగా అవుతారని, సమాజంలో గౌరవం కోల్పోతారని వారిని తీవ్రంగా హెచ్చరించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఘర్షణలకు పాల్పడరాదని, గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.అర్థం లేని ఆవేశాలకు లోనై నేరాలకు పాల్పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని, జిల్లాలో ప్రతి ఒక్కరు పల్లెలు, పట్టణాలలో ఎటువంటి దాడులకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో జీవించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ సూచించారు. ఈ కౌన్సిలింగ్ లో దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, త్రిపురాంతకం సీఐ జి అస్సన్, కురిచేడు ఎస్ఐ శివ, సిబ్బంది ఉన్నారు.





# బాలికలకు యోగా దుస్తులు బహూకరించిన గణిత మహిళా ఉపాధ్యాయురాలు టి అంజమ్మ

### రాష్ట్రస్థాయిలో పోటీలో పాల్గొనబోతున్న బాలికలు

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 24)

మండల కేంద్రమైన సింగరాయకొండ బాలికల హైస్కూల్లో పాఠశాల గణిత ఉపాధ్యాయుని టి.అంజమ్మ పాఠశాల విద్యార్థుల్లో యోగా పోటీలు రాష్ట్రస్థాయికి ఎంపికైన శుభ సందర్భంగా పోటీల్లో పాల్గొనబోతున్న విద్యార్థినిలకు యోగా దోస్తులు ఉచితంగా బహూకరించారు. గురువారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె ఈ సందర్భంగా యోగా దుస్తులు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఆమె పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరొక ముఖ్య విషయం ఏమిటంటే గురువారం పాఠశాల జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే మహాలక్ష్మి చేతుల మీదగా ఈ యోగా దుస్తులు రాష్ట్రస్థాయిలో పోటీలో పాల్గొనబోతున్న వారికి ఆమె చేతుల మీదుగా బహుకరించడం ఎంతో సంతోషంగా ఉందని పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. తమకు అందించిన యోగా దుస్తులతో విద్యార్థులు యోగా పోటీలు రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని




ప్రధానోపాధ్యాయురాలు,స్కూల్ సిబ్బంది విద్యార్థినులకు ప్రత్యేకంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులకు యోగా దుస్తులు అందజేసిన అంజమ్మకి ఆ దుస్తులు అందుకున్న బాలికలు ప్రత్యేకంగా మనస్ఫూర్తిగా ఆమెకి అభినందన తెలిపారు. మాపై ఎంతో నమ్మకంతో మీరు ఎన్నో ఆశలు పెట్టుకొని మమ్మల్ని ఎంత పెద్ద మమ్మల్ని ఇంత పెద్ద స్థాయిలో మాపై ఆశలు పెట్టుకొని మమ్మల్ని మనసారా ఆశీర్వదించడమే కాకుండా మాకు ఉచితంగా యోగా దుస్తులు పంపిణీ చేసిన మీకు మాపై ఉన్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా మేము రాష్ట్రస్థాయిలో పోటీలో పాల్గొని విజేతలగా గెలుపొంది బాలికల పాఠశాల కే గాక ప్రకాశం జిల్లాకే వన్నె తీసుకొస్తామని యోగా దుస్తులు అందుకున్న బాలికలు ప్రత్యేకంగా చెప్పడం ఎంతో సంతోషంగా ఉన్నామని బాలికల పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# కాకుటూరు కోటారెడ్డి భౌతికకాయానికి సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాళి





(షణ్ముఖ వెలుగు, ముత్తుకూరు, అక్టోబర్ 24)

మండలంలోని పిడతాపోలూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కాకుటూరు కోటారెడ్డి భౌతికకాయానికి సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాళులర్పించారు. కోటారెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడంతో పాటు కుటుంబసభ్యులను పరామర్శించారు. కోటారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మరోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని సోమిరెడ్డి తెలిపారు. సోమిరెడ్డితో కలిసి ముత్తుకూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోటారెడ్డికి నివాళులర్పించారు.

# బద్దిపూడి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 24)

మండలంలోని బద్దిపూడి గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన పంచాయతీ సర్పంచ్ కూనం అనిల్‌రెడ్డి కుటుంబాన్ని గురువారం నెల్లూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, కనిగిరి మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ బద్దిపూడి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించి ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ దేవుడు ఈ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వైయస్‌ఆర్సీపీకి పార్టీకి బద్దిపూడి గ్రామానికి ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఇటువంటి ప్రజా నాయకుడిని కోల్పోవడం వైఎస్సార్సీపీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, బద్దిపూడి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జీకే హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 24)

నెల్లూరు పట్టణంలోని విజయ మాల్ గేటు వద్ద (శ్రీనివాస అగ్రహారం)నందు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి గోపాలకృష్ణ మాట్లాడుతూ తాము మొదటి సంవత్సరం వార్షికోత్సవం జరుపుకోవడం చాలా గర్వకారణం అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్లకు రాయితీ రూపంలో అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. తాము నెల్లూరు పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుంచి వైద్య సేవలు అందిస్తున్నామని ఎముకలు, కీళ్లు కు సంబంధించి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రారంభోత్సవం చేసి సంవత్సరం అయిన సందర్భంగా ఈరోజు ఘనంగా హాస్పిటల్లో సిబ్బందిని సన్మానించి వేడుకలు చేసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ హాస్పిటల్ వచ్చే పేషెంట్లకి రాయితీ అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటి నిపుణులు డాక్టర్ స్వప్న తో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని కలిసిన ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24) ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని ఆయన కార్యాలయంలో గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన దీపావళి మందులు పట్టివేత





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, అక్టోబర్ 24)

అనుమతి లేకుండా మార్కాపురం పట్టణంలోని ఓ గోడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచి దీపావళి మందులను మార్కాపురం సిఐ సుబ్బారావు, ఎస్ఐ సైదుబాబు మధ్యాహ్నం 2 గంటల సమయంలో తన సిబ్బంది, మధ్యవర్తులతో కలసి తనకు వచ్చిన సమాచారం మేరకు వివేకానంద స్కూల్ వద్ద గల వేముల సత్యం రేకుల షెడ్ వద్దకు వెళ్లి రేకుల షెడ్ నందు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సుమారు రూ.3 లక్షల విలువ గల దీపావళి మందులను అక్రమంగా నెల్లూరు పట్టణానికి వెళ్లి అక్కడ తక్కువ ధరలకు కొనుగోలు చేసుకొని దీపావళి పండుగ సందర్భంగా మార్కాపురం పట్టణానికి తీసుకొని వచ్చి మండలంలోని అమ్మవారిపల్లి గ్రామానికి చెందిన పల్లె బోయిన వెంకటేశ్వర్లు అధిక ధరలకు విక్రయించాలనే ఆలోచనతో దీపావళి మందు సామానును వివేకానంద స్కూల్ వద్ద ఉన్న వేముల సత్యం రేకుల షెడ్ వద్ద నిల్వ ఉంచినట్లు తెలిపారు. అక్రమంగా దీపావళి మందులను నెల్లూరు పట్టణం నుండి ఇక్కడకు తీసుకు వచ్చి, అక్రమంగా నిల్వ ఉంచి ప్రజలకు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నందుకు సదరు ముద్దాయి పోలేబోయిన వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకొని సదరు రేకుల షెడ్ నందు ఉన్న దీపావళి క్రాకర్స్‌ను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

# అండర్ 17 టీం కబడ్డీ పోటీల నిర్వహణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)

పివిఆర్ బాయ్స్ గ్రౌండ్‌లో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా డీఈఓ , డిప్యూటీ డి ఓ, పివిఆర్ బాయ్స్ హెచ్ ఎం , అలాగే హెచ్డిఎఫ్ సెక్రటరీ, వై. సీనయ్య, ఎన్ కృష్ణ, జిల్లా మారుమూల ప్రాంతం నుంచి 300 మంది హాజరు కాగా వీరిలో మంచి నైపుణ్యం గల పిల్లల్ని సెలెక్ట్ చేసి రేపు 27, 28, 29 జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు విజయాన్ని సాధించాలని డిఈఓ మాట్లాడారు. వీరికి డ్రెస్సు, రవాణా చార్జీలు కూడా అందించబడతాయన్నారు. విజయం సాధించి మన జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని హెచ్డిఎఫ్ సెక్రటరీ ఎండీ హాజీరా బేగం, వ్యాయామ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు అందరూ ఆశీస్సులు అందించారు. 68వ రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 17 టీం కబడ్డీ బాలురు, బాలికలు. వీరు రాయచోటి, అన్నమయ్య జిల్లాలలో ప్రకాశం జిల్లా తరఫునుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

# కూటమి ప్రభుత్వానికి గ్రామ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శుల వినతి









(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 24)

ఆంధ్రప్రదేశ్ గ్రామ,వార్డు సచివాలయంలో మహిళా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు సరైన విధివిధానాలు లేక వారి యొక్క డిపార్ట్మెంట్‌కు సంబంధించి స్పష్టత లేకపోవడం వలన , సచివాలయంలో మిగిలిన డిపార్ట్మెంట్ వారికి కేటాయించిన వివిధ రకాల విధులను మహిళా పోలీసులకు కేటాయిస్తున్నారు. అన్ని రకాల పనులు చేస్తున్నప్పటికీ వారిని అనేక విధాలుగా అవమానకు గురి చేస్తూ, మానసిక క్షోభకు గురవుతున్నారు. వారు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో, పరిష్కారం ఏమిటో తెలియక సతమతమవుతున్నారు. సచివాలయంలో మిగిలిన డిపార్ట్మెంట్ల వారికి వారి కేడర్లను అనుసరించి ప్రమోషన్ ఛానల్ ఖరారు చేయడం అందుకు సంబంధించిన జీవోలు కొన్ని విడుదల అవ్వడం కూడా జరిగాయి కానీ మహిళా పోలీసుల ప్రమోషన్ మరియు సర్వీస్ రుల్స్ విషయాల గురించి కొంతమంది అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేసి ఎంతోమంది అధికారులకు, మంత్రులకు విన్నవించుకునప్పటికీని వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదు. కొంతమంది మహిళా పోలీసులకు గత ప్రభుత్వం లో ఇచ్చిన జీవో1,2 ను సవాల్ చేస్తూ వేసిన కోర్టు కేసును సాకుగా చూపి వారిని వివక్షకు గురి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వారికి పరిష్కారం చూపిస్తారు అని ఆశ భావం వ్యక్తం చేస్తూ పత్రిక ముఖంగా వారి యొక్క విన్నపాలను తెలియజేస్తున్నారు.గత ఐదు సంవత్సరాలుగా అత్యధికంగా అవమానాలు భరిస్తూ అందరికీ అసిస్టెంట్లుగా చేస్తున్న ఏకైక ఉద్యోగి మహిళా పోలీస్. ఎన్నో రిప్రెసెంటేషన్స్ ఇచ్చిన ఫలితం లేక అగమ్య గోచరంగా, గందరగోళ పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు తగు న్యాయం చేస్తుందని ప్రభుత్వానికి మా యొక్క సమస్యలను ఎన్నో మార్లు విన్నవించినా ఎటువంటి ఫలితం లేకపోయింది. కోర్టులో కేసు ఉంది అనే కారణాన్ని చూపుతూ అపాయింట్ అయిన డిపార్ట్మెంట్‌తో సంబంధం లేకుండా అన్ని రకాల డిపార్ట్మెంట్ల మధ్య నలిగిపోతున్నాము అని కూటమి ప్రభుత్వం ఇకనైనా మహిళా పోలీసులందరికి సమన్యాయం చేయాలని తమ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లావణ్య, జిల్లా ప్రెసిడెంట్ అత్తిపాటి చాముండేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ అనురాధ, జనరల్ సెక్రటరీ జాస్మిన్ పాల్గొన్నారు.

# తండ్రి ఆశయ సాధన కోసం ప్రత్యక్ష రాజకీయాల్లోకి షర్మిల

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 24)

జన్మనిచ్చిన తల్లిని, తోడబుట్టిన చెల్లిని బ్లాక్ మెయిల్ చేసి వైఎస్ జగన్ పది జన్మల పాపాలను మూటగట్టుకున్నాడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి నేడు నెల్లూరు నగరంలోని స్థానిక జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్లో గురువారం విలేకరుల సమావేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తి కోసం తల్లి,చెల్లినే బ్లాక్ మెయిల్ చేస్తున్న జగన్మోహన్ రెడ్డి క్షమించరాని తప్పు చేశాడన్నారు. వైయస్ షర్మిలను పొలిటికల్‌గా సరెండర్ చేసుకోవడానికే జగన్ బ్లాక్ మెయిలింగ్లకు పాల్పడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు.సొంత తండ్రినే ఈడీ, సీబీఐ కేసుల్లో ఇరికించిన సుపుత్రుడికి తల్లి, చెల్లిని మోసం చేయడం ఒక లెక్కా కాదన్నారు. సరస్వతీ పవర్ అండ్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆస్తులను భారతి పేరుతో సొంతం చేసుకోవాలనుకునే కుట్రలో భాగంగానే వైయస్ షర్మిలపై ఆస్తుల పంపకం అడుగుతోందని ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు.తల్లి, చెల్లికి ఇచ్చిన ఆస్తులకు సంబంధించిన గిఫ్ట్ డీడ్ లను రద్దు చేయమని నిన్న ఎన్.సీ.ఎల్.టీకి ఫిర్యాదు చేయడం ఎంతవరకు న్యాయమో ఆయనే చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్ కుటుంబం ఆస్తుల వివాదాల విషయాన్ని ప్రశ్నించే అర్హత ప్రజలకు లేకున్నప్పటికీ, జగన్మోహన్ రెడ్డి క్రూర మనస్థత్వం గురించే మాట్లాడే అర్హత ప్రతి ఆంధ్రుడుకి ఉందన్నారు. ఓట్ల కోసం నా తల్లి, నా చెల్లి, నా అక్క, నా తండ్రి, నా అన్న అంటూ రాజకీయ ప్రస్థానం సాగించిన వైయస్ జగన్ సొంత తల్లి, చెల్లికి మాత్రం ద్రోహం చేసేందుకు ఏమాత్రం ఆలోచించడం లేదనే విషయం ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. పొలిటికల్‌గా సరెండర్ కావాలని సొంత తల్లి, చెల్లినే బ్లాక్ మెయిలింగ్ చేస్తున్నాడన్నారు.జగన్మోహన్ రెడ్డి క్రూరమైన చేష్టలు, మోసాన్ని భరించలేక ఆయన తల్లే కుమార్తె షర్మిలమ్మ వైపు మొగ్గు చూపిందన్నారు. ప్రజల ఆస్తులను అక్రమంగా దోచుకున్న జగన్మోహన్ రెడ్డికి తల్లి, చెల్లి విషయంలో మాత్రం మనస్సు ఒప్పడం లేదన్నారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధీనంలో ఉన్న అంతా కూడా ప్రజల ఆస్తే అని అన్నారు.జగన్మోహన్ రెడ్డి తన కుటుంబానికి చేసిన ద్రోహాలకు, ఆయన క్రూరమనస్తత్వానికి అనేక ఉదాహరణలు న్నాయన్నారు. ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు సంబంధం లేదంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును ఇరికించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తనకు పొలిటికల్‌గా సరెండర్ కావాలని తల్లి, చెల్లికి నోటీసు ఇవ్వడాన్ని సభ్య సమాజం తొలగించుకున్న పరిస్థితి అన్నారు. ప్రజల సొత్తును కొల్లగొట్టి ఆస్తులు పోగేసుకుని దేశంలోనే రెండో స్థానంలో కొనసాగుతూ ఇప్పుడు తల్లి, చెల్లిని మోసం చేయడం బాధాకరం అని అన్నారు.2009లో భూములు పొంది 2015 వరకు పరిశ్రమను ప్రారంభించని కంపెనీకి ఎందుకు అనుమతులు కొనసాగించాలనీ ప్రశ్నిస్తూ నెల్లూరు నగర స్థానిక జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

# మా గుడిసెలు కాలిపోయాయి ప్రాణాలతో బయటపడ్డాయి

## సంఘటన స్థలంలో బాధితుల వివరాలు సేకరిస్తున్న వీఆర్వో బడే సాహెబ్



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, అక్టోబర్ 24)

మేము నిర్మించుకున్న గుడిసెలు కాలిపోయాయి. మాకు కట్టుబట్టలే మిగిలాయి. పొట్టి రెడ్డిపాలెం యానాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు.. మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని పొట్టి రెడ్డిపాలెంలో పొట్ట గూటి కోసం రెండు యానాది కుటుంబాలు కొన్ని నెలలుగా గ్రామానికి దూరంగా గుడిసెలు ఏర్పాటు చేసుకుని పొలాలకు కాపలా ఉంటూ చిల్ల కర్ర కొట్టుకొని జీవనం సాగిస్తున్నారు. బాపట్ల వెంకాయమ్మ, బాపట్ల కిషోర్లకు చెందిన రెండు గుడిసెలు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయి. గుడిసెలు కాలుతున్న సమయంలో చంటి బిడ్డలను తీసుకొని ప్రాణాలతో బయటపడ్డామని బాధితులు తెలిపారు. తిండి గింజలు, కట్టు బట్టలు, పదివేల రూపాయలు నగదు కాలి బూడిద అయ్యాయని ఎవరైనా సహాయం చేయాలని బాధితులు కోరారు. విషయం తెలుసుకున్న మర్రిపూడి వీఆర్ఓ బడే సాహెబ్ సంఘటన స్థలానికి గురువారం చేరుకొని బాధితులతో సంఘటనకు సంబంధించిన విషయాలను బాధితుల ద్వారా అడిగి తెలుసుకున్నరు. సంబంధింత రిపోర్టును తహసీల్దార్‌కు అందజేసినట్లు వీఆర్వో తెలిపారు.

# మెగా రక్తదాన శిబిరం

(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 24)

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నాయుడుపేటలోని ప్రభుత్వ హాస్పటల్లో డీఎస్పీ చెంచు బాబు మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీతో పాటు రూరల్ సీఐ సంగమేశ్వరరావు, ఎస్‌జే రాజేష్ ఆధ్వర్యంలో యువత రక్తదానం చేశారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, అర్బన్ సీఐ బాబి, రూరల్ సీఐ సంగమేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# భైరవేశ్వరుని సన్నిధిలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి దంపతులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 24)

కనిగిరి నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్యాటకేంద్రం భైరవకోనలోని త్రిముఖ దుర్గాంబ దేవి, భైరవేశ్వరుని ఆలయాల్లో ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సోయగాలతో కనువిందు చేసే జలపాతంతో భైరవకోన పర్యాటకుల్ని విశేషంగా ఆకర్షిస్తుందని అన్నారు. ఈ క్షేత్రంలో కోటి శివలింగాలు ఉన్నట్లు , ఎంతోమంది ఋషులు ,మునులు ఇక్కడ పరమేశ్వరుని కటాక్షం కొరకు తపస్సు చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారని అన్నారు. ఈ సందర్భంగా ఆకుపాటి దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రంతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ప్రధాన అర్చకులు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





వెలుగు
ePaper www.shanmukhavelugu.com
8 | 25.10.24 శుక్రవారం

# కాలువల్లో పూడిక తీత చర్యలు చేపట్టాలి

## - ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ - కె వెంకటేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)**
ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కొడూరు వెంకటేశ్వర రావు గురువారం నగరంలోని 4వ డివిజన్లోని ఇస్లాంపేట సచివాలయ పరిధిలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా అద్దంకి బస్టాండ్ సెంటర్‌లోని బిలాల్ హెూటల్ వ్యర్థాలను పక్కనే ఉన్న కాలువలో వదలటం వల్ల ఆ కాలువలో మురుగు అంత కూడా రోడ్ పైన వస్తుందని ఈ సమస్యను పరిష్కరించాలని అక్కడి స్థానికులు కమీషనర్‌ని కోరగా, దానికి స్పందించిన కమీషనర్ సమస్యను తానే స్వయంగా చూసి, హెూటల్ యాజమాన్యానికి నోటీసిలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మరల ఇదే సమస్య పునరావృతమైతే హెూటల్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కమీషనర్ , గుంటూరు రోడ్ లో గల ప్రధాన కాలువను చూసి, ఆ కాలువలో పూడికను వెంటనే తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలి అని నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ , టౌన్ ప్లానింగ్ విభాగంవారికి ఆదేశాలు ఇచ్చారు. అలానే ఇస్లాంపేట 1వ లైన్‌లో కాలువల నిర్మాణము సరిగా లేనందువలన వర్షం వచ్చిన ప్రతిసారి అక్కడ నీరు రోడ్ పైన వస్తోంది అని దీనికి పరిష్కారమును అక్కడి వారు కోరగా, కమీషనర్ అక్కడ టౌన్ ప్లానింగ్ వారితో మార్కింగ్ చేపించి, కాలువలు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలి అని ఇంజనీరింగ్ విభాగం వారికీ సూచించారు. అలానే, రిక్షా బజార్ 2వ లైన్‌లో పర్యటించి అక్కడ రోడ్ పైన యంత్ర సామాగ్రిని వెంటనే తీపించే విధంగా చర్యలు తీసుకోవాలి టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఇస్లాంపేట పోస్ట్ ఆఫీస్ రోడ్డులో కమీషనర్ పర్యటించి, అక్కడ ఉన్న కాలువలను వెంటనే పూడిక తీయాలి అని శానిటరీ విభాగం వారిని ఆదేశించారు. అలానే గ్యాంగ్ వర్క్ ద్వారా, ఇస్లాంపేట మెయిన్ రోడ్ లో గల రోడ్ , కాలువలు శుభ్రపరచాలని శానిటేషన్ విభాగం వారికి సూచించారు. ఈ పర్యటనలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్‌తో పాటు, 4వ డివిజన్ కార్పొరేటర్ , 4 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు, నగర పాలక సంస్థ, ఎంఈ,ఎంహెచ్‌వో, ఏఈ, టీపీవో,టీపీఎస్, ఎస్ఎస్, ఎస్ఐ, డివిజన్ ఇతర నాయకులు, ఇస్లాంపేట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయం కోసం మహిళ పోరాటం

## తన ఇద్దరు ఆడపిల్లలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 24)**
భర్త నిరాదరణకు గురైన వివాహిత హర్షవర్ధిని ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు తనకు తన బిడ్డలకు న్యాయం చేయాలని మండుటెండలో నిరసనకు దిగింది. కొన్ని సంవత్సరాల నుంచి భర్త తనను తన పిల్లలను పట్టించుకోకుండా హింసిస్తున్నాడని ఆ మహిళ కన్నీటి పర్యంతమైంది. కామేపల్లికి చెందిన హర్షవర్ధిని అనే మహిళ తన ఇద్దరు పిల్లలతో ఒంగోలు కలెక్టరేట్ ఇన్ గేటు వద్ద తనకు న్యాయం చేయాలంటూ గేటు ముందు బైఠాయించి తనకు న్యాయం చేయాలని కోరింది. 2019 సంవత్సర లో కామేపల్లికి చెందిన లారీ డ్రైవర్ నవీన్ అనే వ్యక్తికి తనని ఇచ్చి పెళ్లి చేశారని వెళ్లి తిరిగి రెండు సంవత్సరాల అనంతరం తన ఇద్దరు ఆడపిల్లలను తనను వదిలివేసి వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మమ్మల్ని ఇబ్బంది గురి చేస్తున్నారని ఆరోపించింది. కామేపల్లిలో పలుమార్లు, జిల్లా ఎస్పీతో పాటు దిశ పోలీస్ స్టేషన్‌లో కలిసి అన్నిచోట్ల ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని ఆమె కన్నీటి పర్యంతమయింది. టూ టౌన్ సీఐ మేడ శ్రీనివాసరావు ఆమెను సమదాయించి తనకు తగిన న్యాయం చేస్తానని చెప్పి ఆమెను 2 టౌన్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు.

జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేసి ఆమె భర్త వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె భర్తని కూడా పోలీస్ స్టేషన్కు పిలిపించి ఆమెకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# సైబర్ నేరాల పై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

## ఎస్ఐ కె అంకమ్మ





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 24)**
మండల కేంద్రమైన ఉలవపాడు పోలీస్ స్టేషన్ నందు అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు గురువారం ఉలవపాడు ఎస్ఐ హౌస్ విజిట్ కల్పించి సైబర్ నేరాలపై అవగాహన పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఎలా ఇవ్వాలి, 112కి ఎలా కాల్ చేయాలి వాటి యొక్క ఉపయోగాలు, స్టేషన్లోని ప్రతి అంశాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు. సిబ్బంది, విద్యార్థులకు ప్రతి గదిని చూపించి వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. (సైబర్ నేరాల నియంత్రణ పై యువకుల పాత్ర) మరలా ఎస్ఐ పాఠశాలకు వచ్చి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. బాల బాలికలకు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శివ నాగేశ్వరరావు, ఇంగ్లీష్ మాస్టర్ సుధాకర్, పిడి రమాదేవి, ఆదిశేషయ్య పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, అక్టోబర్ 24)**
మండలంలోని తెల్లగట్ల గ్రామానికి చెందిన చిలకబత్తిని పోచాలు(19)అనే యువకుడు ఉరివేసుకొని చనిపోయాడు. తండ్రి పెద్దకోటయ్య, చిలకబత్తిని లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్ఐ సంపత్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు పూర్వపరాలు విచారించారు. సంఘటన గురించి ఎస్ఐ మాట్లాడుతూ చిలకబత్తిని పోచాలు గురువారం ఉదయం తన వ్యక్తిగత సమస్యల వల్ల మనస్థాపం చెంది తన ఇంటిలోనే ఉరివేసుకొని చనిపోయాడని తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# శివాలయంకు చెందిన షాపులను ఖాళీ చేయించిన దేవాదాయ శాఖ అధికారులు







**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 24)**
పామూరు పట్టణంలోని దేవాదాయ శాఖ పరిధిలోని మదన వేణుగోపాలస్వామి దేవాలయం, శ్రీ వల్లి భుజంగేశ్వర స్వామి ఆలయాలకు సంబంధించిన పట్టణం నడిబొడ్డున ఉన్న 12 షాపులను నిర్వాహకులకు అద్దె చెల్లించకుండా నిర్వహించడంతో అధికారులు చర్యలు చేపట్టారు. గురువారం పోలీసుల సహకారంతో చట్ట ప్రకారం ఖాళీ చేయించి వాటికి సీలు వేశారు. ఈ క్రమంలో అధికారులకు,షాపు నిర్వహించే మద్య వాదోపదలు చోటుచేసుకున్నాయి. ఎన్నో సంవత్సరాల నుంచి స్వామి వారి ఆస్తి స్వామి వారికి చేరిందని ప్రజలు హర్షం వ్యక్తం చేసి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎం పానకాలరావు, దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి గిరి రాజు, నరసింహ బాబు, జిల్లా దేవాదాయ శాఖ యంత్రాంగం, పోలీస్ శాఖ పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సత్రాల సలహాదారులుగా టీ జగన్నాథ్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 24)**
అఖిల భారతీయ కరివెన బ్రాహ్మణ సత్ర సముదాయాల నిర్వహణ సలహా దారులుగా తంగిరాల నాగ జగన్నాద్ నియమితులయ్యారు.

ఈ మేరకు అఖిల భారతీయ కరివెన బ్రాహ్మణ సత్ర సముదాయాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్ ఆర్. శ్రీనివాస్, డాక్టర్ వేణుగోపాల నుండి గురువారం ఈయనకు అధికారికంగా ఉత్తర్వులు అందాయి. ఈయన గతంలో దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ వృత్తిలో సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించి పలు సంస్థలు, ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. అలాగే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను సైతం పొందారు. ఈ సందర్భంగా టీ. జగన్నాథ్ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న అఖిల భారతీయ కరివెన బ్రాహ్మణ సత్ర సముదాయాలకు సంబంధించి తనను సలహా దారునిగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సత్ర సముదాయాల అభివృద్ధి కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని టి నాగ జగన్నాథ్ అన్నారు.

# వర్షానికి చిత్తడి చిత్తడిగా మారిన పొట్టిరెడ్డిపాలెం రహదారులు



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, అక్టోబర్ 24)**
మండల కేంద్రమైన మర్రిపూడి గ్రామ పంచాయితీ పరిధిలో పోటీరెడ్డిపాలేంలో వర్షానికి ప్రధాన రహదారులు చిత్తడి చిత్తడి గా మారాయని కాలు పెట్టెందుకు కూడా వీలు లేకుండా ఉందని గ్రామస్తులు అంటున్నారు. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com